# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 19 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 162 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కుల గణనకు మద్దతు ఇవ్వండి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరిన జాజుల

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): కుల గణనకు మద్దతు ఇవ్వాలని కిషన్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు చేరుకొని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు కులగణన అంశాన్ని వివరించారు. అనంతరం బీసీ

మిగతా 2లో..

## ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

మూసీ సుందరీకరణపై కిషన్‌రెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే

మిగతా 2లో..

# యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

- సింగిల్‌బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్
- వాయిదాకోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్
- సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు



**తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు.**

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం..

మిగతా 12లో..

## గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన

అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): గాంధీ భవన్ వద్ద గ్రూప్ –4 ఉద్యోగ అభ్యర్థులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు. కొందరు గ్రూప్ –2, గ్రూప్ –1 మెయిన్‌కు ఎంపిక అయిన వారిని గ్రూప్ 4 నుంచి వెంటనే అన్ లివింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద పోస్టలలో ఉన్న వారు అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. వారి పోస్టులు వచ్చి వెళ్లిన తర్వాత బ్యాక్ లాగ్‌లుగా ఉంచవద్దని.. దీని వల్ల వెనకున్న అభ్యర్థులు నష్టపోతారని వాపోయారు. రెండు వేల పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందని.. వెంటనే ప్రభుత్వం స్పందించాలని గ్రూప్ –4 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్ –1 అభ్యర్థుల ఆందోళనతో గాంధీభవన్ వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వారిని

మిగతా 12లో..

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం

ప్రత్యేకయాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు




న్యూఢిల్లీ,అక్టోబర్18(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో

మిగతా 12లో..

# రోజుకో మాట..

- అపరిచితుడిలా మాట్లాడుతున్న రేవంత్
- మూసీపై రోజుకోమాటతో ప్రజల్లో గందరగోళం
- మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- మూసీలో వరదలు వచ్చినా.. నీళ్లునిలిచే ప్రసక్తేలేదు
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్
- మూసీపై సిఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం
- చర్చకు తాము సిద్దంగా ఉన్నామన్న హరీష్‌రావు

**మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి**




**మూసీ సుందరీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతూ.. అపరిచితుడిలాగా మారిపోయాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మూసీ సుందరీకరణ చేస్తాం అని మొట్టమొదట చెప్పిందే రేవంత్ రెడ్డి.. కానీ నిన్న ప్రెస్ మీట్లో అసలు సుందరీకరణ మాట ఎక్కడి నుంచి వచ్చిందని అంటున్నాడని కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో మూసీపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక రోజు సుందరీకరణ అంటాడు.. మరొక రోజు ప్రక్షాళన అంటాడు.. మరో రోజు పునరుజ్జీవం అంటాడు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ అనే మాట మొట్టమొదటు వాడింది రేవంత్ రెడ్డి. గోపన్‌పల్లిలో మాట్లాడుతూ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పారు. కానీ ఇవాళ ఆయన ఒక అపరిచితుడిలా మారారు. ఆయన నోట్లో నుంచి అబద్దాలు వస్తున్నాయి. లక్షన్నర కోట్లు ఎవరు అన్నారని అంటుండు. నల్లగొండకు మంచినీళ్లు ఇస్తుంటే మీకు మనసున పడుతలేదా అంటున్నాడు. నల్లగొండ జిల్లా ప్రజలను రెచ్చగొడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.**

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): మూసీ ప్రక్షాళన ఇష్టం లేదని మీరంటే ఖర్చు పెట్టిన రూ. 140 కోట్లు నా ఆస్తి అమ్మైన కడుతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రేవంత్ రెడ్డి అఫిడవిట్‌లో ఏమో రూ. 30 కోట్లే తన ఆస్తి అని చూపించాడు. మరి రూ. 140 కోట్లు తమ్ముడి స్వచ్ బయో కంపెనీ నుండి తేస్తాడా, బావమరిది అమృత్ కంపెనీ నుండి అమృతం ఏమైనా జుర్రుతాడా? అని కేటీఆర్ విమర్శించారు.

మూసీ మురికి కూపంగా మారిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా.. మూసీని మురికి కూపంగా మార్చింది కచ్చితంగా గత పాలకులే.. అందులో సింహభాగం కాంగ్రెస్ ప్రభుత్వానిది అయితే.. కొద్దిభాగం టీడీపీ ప్రభుత్వానికి కూడా దక్కుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మూసీ స్టోరీ ఏంటని ఆలోచిస్తే.. మూసీ నది కృష్ణానదికి ఉపనది. పైన అనంతగిరి కొండల్లో ముచ్‌కుంద వద్ద మూసీ ఉద్భవించింది. 267 కి.మీ. ప్రయాణం చేసి హైదరాబాద్ నగరం మీదుగా వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. 1591లో కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని మూసీ తీరాన నిర్మించారు. రెండు నదులుగా మూసా ఈసాగా ప్రారంభమై.. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద మూసీ నదిగా ఏర్పడుతాయి. గతంలో ఈ నదిని ముచ్‌కుంద అని కూడా పిలిచేవారు. 1908లో మూసీలో ఒక భయంకరమైన వరద వచ్చింది. కుంభవృష్టి లాంటి వర్షం పడడం కారణంగా అతి పెద్ద వరద సంభవించి 15 వేల మంది మరణించారు. చాలా మంది ఇబ్బంది పడ్డారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ ప్రజలను వరద నుంచి కాపాడాలని చెప్పి.. నాటి ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిచి చర్చించారు. నాడు ఆయన డిజైన్ చేసింది ఉస్మాన్ సాగర్(గండిపేట) 1920లో పూర్తయింది, హిమాయత్ సాగర్ 1927లో పూర్తయింది. ఈ రెండింటి రిజర్వాయర్ల వెనుక ఒక ఉద్దేశం ఉంది. ఒకటి హైదరాబాద్ ప్రజలకు మంచినీరు అందించడం, రెండోది భారీగా వరదలు వచ్చిన వాటిని ఆపేందుకు, హైదరాబాద్‌లో ఆవాసాలు మునగకుండా, ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా.. రక్షణ కవచం లాగా

మిగతా 2లో..

## మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత

రూ. 3.44కోట్ల నగదు చెక్కులు పంపిణీ

వారికి అండగా ఉంటామన్న మంత్రి మంత్రి సీతక్క



హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల

మిగతా 12లో..

## పలు యూనివర్సిటీలకు వీసీల నియామకం

- ఓయూ వీసీగా ఎం కుమార్
- తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు
- ఉత్తర్వులు జారీచేసిన గవర్నర్

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): తెలంగాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్ లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 21తో విసిల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అన్ని యూనివర్శిటీలకు ఇన్‌చార్జ్ విసిలుగా ఐఏఎస్‌లు వ్యవహరిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటి, మహిళా యూనివర్శిటీ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 10 యూనివర్శిటీలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దరఖాస్తులను పరిశీలించి ఒక్కో యూనివర్శిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కి సిఫారసు చేస్తాయి.

మిగతా 12లో..



## స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ

హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసి అందచేత



హైదరాబాద్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు

మిగతా 12లో..

## పంజాబ్ సరిహద్దుల్లో ఆర్డిఎక్స్ స్వాధీనం

డ్రోన్ ద్వారా జారవిడిచన పాకిస్తాన్

చండీఘడ్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): పంజాబ్‌లోని ఫజిల్కాలోని సరిహద్దు గ్రామంలో పాకిస్తాన్ నుండి డ్రోన్ ద్వారా జారవిడిచినట్లు అనుమానిస్తున్న కిలో ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాలను సరిహద్దు భద్రతా దళం గురువారం స్వాధీనం చేసుకుంది. బహదుర్కే పోస్ట్ సమీపంలో దొరికిన సరుకులో ఇన్‌స్ట్రక్షన్ మాన్యువల్‌తో

మిగతా 12లో..

## ఆసక్తికరంగా మారుతున్న వయనాడ్

ప్రియాంకపై పోటీకి ఖుష్బూను దింపే యోచనలో బిజెపి

తిరువనంతపురం, అక్టోబర్18(ప్రజాజ్యోతి): కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పై నటి ఖుష్బూ ను పోటీకి దించాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వాయనాడ్‌తోపాటు, ఉత్తరప్రదేశ్‌లోని

మిగతా 12లో..

## రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

- హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- బండి సంజయ్‌తో గ్రూప్-1 అభ్యర్థుల భేటీ

తమకు అండగా నిలవాలని వినతి



కరీంనగర్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు..హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి..అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఉపాధి రంగాలను బలోపేతం చేయాలి !

తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్నాయి. స్కిల్ లేకపోవడం వల్లనే అని తెలంగాణ సిఎం రేవంత్ ఇటీవలే ప్రకటించి, స్కిల్ వర్సిటీకి పునాది వేశారు. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా రాణిస్తారు. అది ఓ పక్క జరుగుతుండగానే ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇచ్చేలా చేయాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా యుద్ధప్రాతిపదికన సాగాలి. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలి. ఎందుకంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి నిరుద్యోగుల్లో ఆశ పెరిగింది. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ త్వరలో అమెరికా వెళ్లనున్నారు. పారిశ్రామక వేత్తలకు చంద్రబాబ కూడా రెడ్ కార్పెట్ పరిచారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఎపుడో వచ్చింది. ప్రభుత్వ ఖజానాలో కొంత ప్రైవేటుకు ఇచ్చి ప్రభుత్వ రంగ బ్యాంకుల చేత రుణాలు ఇప్పించిన తరువాత ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు ఎవరికి అందుబాటులో ఉన్నాయి? ఎవరి మీద భారాలు పడుతున్నాయన్నది ఆలోచించాలి. పన్నలు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు ఉండరాదు. ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. కోల్‌కొతా- చెన్నరు రహదారి పక్కన తమిళనాడు సరిహద్దులో ఉన్న పేరు మోసిన ఎస్.ఇ.జెడ్.లో భూములు కోల్పోయిన రైతులు గతిలేక ఎస్.ఇ.జెడ్ భూముల్లోకి గొడ్లు రాకుండా చూసుకునే కూలీలుగా మారడానికి కూడా సిద్ధపడుతున్నారు. గంగవరం పోర్టులాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు ఏమవుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పడివున్నారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్ లో ఉన్న ఒక కంపెనీలో భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు చెందిన 70 శాతం మంది కార్మికులుగా చేరారు. కానీ 12 సంవత్సరాల తర్వాత కూడా కంపెనీ వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వలేదు. కంపెనీ చేసిన ఆర్థిక తప్పిదానికి ప్రస్తుతం మూతపడింది. భూములు ఇచ్చిన కార్మికుల రెక్కలు ముక్కలయ్యాయి.ప్రజల భాగస్వామ్యం ఉన్నా ఏమీ మెరుగ్గా ఒరగబెడుతుందో ప్రభుత్వం చెప్పాలి. నిజంగా చెప్పాలంటే ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. యూనియన్లు పెట్టుకోనివ్వటం లేదు. అలా ముందుకు వచ్చిన వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. ప్రైవేట్ పరిశ్రమల్లో గుర్తింపు ఎన్నికలు మూలపడ్డాయి. తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని అర్థం చేసుకోవాలి. నీస వేతన చట్టం ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి కార్మికులు వేతనాలు పెంచాలి. ఆయా కంపెఈల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. అదానీ పోర్టులో కూడా ఇదే పరిస్థితి. కార్మికులను కదలకుండా చేయటానికి పోర్టుల్లో, ఎస్.ఇ.జెడ్ లలో పోలీసు స్టేషన్లు వచ్చాయి. యూనియన్లకు ప్రవేశం లేదు. విడివిడిగా ఉండే ప్రైవేట్ పరిశ్రమలన్నింటిలో కూడా ఇదే పరిస్థితి. అంటే భూములతో పాటు అన్ని వసతులు కల్పిస్తే లాభపడుతున్నది కేవలం పరిశ్రమల యజమానులే తప్ప ప్రజలు కాదని ప్రభుత్వాలు గుర్తించాలి. ఇలాంటి పరిస్థితులు కల్పించే కంపెనీలను దగ్గరకు రాకుండా చూడాలి. ప్రభుత్వమైనా ఆ పథకం ఇస్తాం, ఈ పథకం ఇస్తామని మభ్యపెడుతున్నాయి తప్పిస్తే కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉదద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. పెత్తందార్లను తయారు చేసి ప్రజలను వెట్టి చాకిరీ చేయించుకోవడానికి కాదని ప్రభుత్వాలు గుర్తించాలి. అలాంటి వారి కోసం రైతులు ఎందుకు భూములు త్యాగం చేయాలి. ఎందుకు కూలీలుగా మారాలి అన్నది గుర్తించాలి. అలాకాకుండా భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. పర్యావరణం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అలా చేస్తేనే ఉపాధి ఉద్యోగ రంగాలు బలపడతాయని గుర్తించాలి.

# రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

మొదటిపేజీ తరువాయి..

పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. 'రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్‌కు తేడా ఏంటీ' అని బండి సంజయ్ ప్రశ్నించారు.15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి..60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్‌కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్‌లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగర్‌కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు' అని బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఆందోళనకు దిగిన అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అభ్యర్థులు పలువురు కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసానికి వెళ్లి కలుసుకున్నారు. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయడంలో తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ అభ్యర్థుల ఆందోళనకు



ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని బండి సంజయ్ అన్నారు. న్యాయం కోరితే రక్తం కళ్లజూస్తారా అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు జీవో 29 గొడ్డలి పెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రూప్ ? 1 అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ -1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అశోక్ నగర్ నుంచి ఉద్యమం తెలంగాణ అంతా వ్యాపిస్తుందని హెచ్చరించారు. సమస్య తీవ్రం కాకముందే ప్రభుత్వం దిగిరావాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం అదేశాల మేరకు అశోక్ నగర్ వెళ్లి గ్రూప్-1 అభ్యర్థులను కలుసుకుంటానని చెప్పారు.

# రోజుకో మాట..

మొదటిపేజీ తరువాయి..

ఉండాలనే ఉద్దేశంతో ఈ రెండు రిజర్వాయర్లు నిర్మించారు. ఆ తర్వాత 95 ఏండ్ల పాటు మూసీలో ఏ ప్రభుత్వం గొప్పగా పని చేసింది లేదు అని కేటీఆర్ తెలిపారు. మూసీకి ఒక ప్రత్యేకత ఉంది. పశ్చిమం నుంచి తూర్పు వైపునకు ప్రవహిస్తోంది. పశ్చిమాన ఉండే మంచిరేవుల వద్ద తీసుకుంటే.. ఈస్ట్‌లో ఉండే ఓఆర్ఆర్ దాకా 57.5 కిలోమీటర్లలో 84 మీటర్ల కిందకు ఫాస్ట్‌గా ప్రవహిస్తుంది. ఇది ప్రకృతి ప్రసాదించిన వరంగా చెప్పొచ్చు. వరద వేగంగా కిందకు




జాలువారుతుంది. రెండోది గతంలో ఉన్న ఎంసీహెచ్, 2007-08లో ఏర్పడ్డ జీహెచ్ఎంసీ కానీ.. ఈ పరిధి తీసుకుంటే 90 శాతం రెయిన్ వాటర్, 90 శాతం సీవరేజ్ కానీ గ్రావిటీ ద్వారా మూసీలోకి వస్తుంది. 54 ప్రధాన నాలాలు ఉన్నాయి. అవన్నీ కూడా 90 శాతానికి పైగా గ్రావిటీ రూపంలో ఉన్నాయి. నాచారం, జీడిమెట్ల, బాలానగర్, మల్లాపూర్ నుంచి కొన్ని వ్యర్థాలు 90 శాతానికి పైగా మూసీలో కలుస్తున్నాయి. మూసీలో ఒక్క చుక్క నీరు వదిలినా నిల్వదు.. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తినా జరజర నీరు కిందకు పోతోంది. అలా మోక్షగుండం విశ్వేశ్వరయ్య రిజర్వాయర్లను ప్లాన్ చేశారు. ఎలాంటి ఉపద్రవం లేకుండా బ్యాలెన్సింగ్‌గా రూపొందించారు. ప్రాణ నష్టం లేకుండా కాపాడుకోవచ్చు అని చాలా ముందు చూపుతో మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఈ రెండు రిజర్వాయర్లను కట్టించారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రిపోర్టు తెప్పించుకున్నాం. మూసీ మురికికూపంగా మారింది. బీవోడీ, సీవోడీ ఈ రెండింటిలో కూడా మూసీ ప్రమాదభరితమైన స్థాయిలో ఉందని రిపోర్టులో చెప్పారు. 2016 దాకా మున్సిపల్ మినిస్టర్‌గా కేసీఆర్ ఉన్నారు. ఆ తర్వాత నేను మున్సిపల్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాను. కేసీఆర్ మార్గదర్శకత్వంలో అక్కడ ఉండే పరిస్థితులను అధ్యయనం చేసి పునరుజ్జీవం, సుందరీకరణ చేసే విధంగా సంకల్పించాం అని కేటీఆర్ తెలిపారు. మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చారన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు.

విషవలయం లో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉందన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు. '

## కుల గణనకు మద్దతు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీల సమగ్ర కుల గణన, రిజర్వేషన్ల పెంపుకు సహకరించి, మద్దతు తెలపాలని కిషన్ రెడ్డిని కలవడం జరిగిందని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో సమగ్ర కుల గణన చేపడతామని హామి ఇచ్చారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారని, బీసీల సమగ్ర విచారణ జరపాలని అనేక పోరాటాలు చేశాం, హై కోర్టు కు సైతం వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా..'కోర్టు కూడా మూడు నెలల్లో సమగ్ర బీసీ కుల గణన జరపాలని చెప్పింది. రిజర్వేషన్లు తేల్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని హై కోర్టు చెప్పడం జరిగింది. హై కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర కుల గణన కోసం బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. కుల గణన కోసం ప్రభుత్వం జీవో 18 ని విడుదల చేయడం జరిగింది. బీసీ సమగ్ర కుల గణన, రిజర్వేషన్లపై సవివరంగా కిషన్ రెడ్డికి చెప్పడం జరిగింది. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు, సంపూర్ణ మద్దతు అందిస్తామని చెప్పడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో కుల గణన జరగాల్సిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిందే. 27 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నాం అని జాజుల శ్రీనివాస్ అన్నారు.

## ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

మొదటిపేజీ తరువాయి..

ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టంచేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిపి సేవరేజ్ లైన్‌ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. 'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం.. రూ.25వేలు ఇస్తాం.. ఖాళీ చేయమనడం న్యాయం కాదని హితవు పలికారు. స్థానిక ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చని సూచించారు.

# ఎపిలో మాఫియా రాజ్యం నడుస్తోంది

**దాచుకో..దోచుకో..తినుకో అన్నదే రూల్**

**ప్రశ్నించే గొంతుకలను బెదిరిస్తున్నారు**

**ఇసుక, మద్యం మాఫియాలు తయరయ్యాయి**

**ఉచిత ఇసుక పేరుతో డబుల్ రేట్లు వసూళ్లు**

**చంద్రబాబు సర్కార్‌లో కప్పం కట్టనిదే ఏ పనీ జరగదు**

**రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని జగన్ వ్యాఖ్యలు**

అమరావతి,అక్టోబర్18 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. నూతనంగా ఏపీలో మద్యం, ఇసుక విధానాలు తీసుకుని వచ్చారని, వాటిలో అంతా అవినీతేనని జగన్ ఆరోపించారు. దోచుకో, పంచుకో, తినుకో అనేదే సీఎం చంద్రబాబు పాలనని మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ మీడియా సమావేశం నిర్వహించి ఏపీలోని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పాలనపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు సర్కార్‌లో కప్పం కట్టనిదే ఏ పనీ జరగదని జగన్ అన్నారు. అబద్దాలకు రెక్కలు కట్టి ప్రజల ఆశలతో ఆయన చెలగాటం ఆడారని జగన్ అన్నారు. ఎన్నికల వేళ సూపర్ సిక్స్ అని ఊదరకొట్టారని, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా సూపర్ సిక్సూ లేదు, సూపర్ సెవెనూ లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విధానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే స్వరాలు వినపడకుండా చేయాలని సీఎం చూస్తున్నారని, ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు.

మద్యం, ఇసుక పాలసీల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ప్రశ్నించిన వారిని భయపెడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు అడ్డగోలు హామీలు ఇచ్చి, ఇప్పుడు రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందంటున్నారని వెల్లడించారు. మార్పుల పేరుతో స్కాంలకు తెరలేపారని మండిపడ్డారు. మద్యం టెండర్లలో కుంభకోణానికి తెరతీశారని విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క డిస్టిలరీ కూడా లైసెన్స్ ఇవ్వలేదని అన్నారు. వైసీపీ హయాంలో నాసిరకం మద్యం విక్రయించారని ప్రచారం చేసిన టీడీపీ నాయకులు అదే డిస్టిలరీ నుంచి మద్యం తీసుకుంటూ నాణ్యమైన లిక్కర్ అంటూ ఊదరగొడుతుందని ఆరోపించారు. ఉచిత ఇసుక పేరుతో స్టాక్ యార్డులు దోచేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఇసుక పాలసీ పారదర్శకంగా ఉండేదని పేర్కొన్నారు. ఈ టెండర్ నిర్వహించి ప్రభుత్వానికి ప్రతి యేట రూ. 750 కోట్లు ఆదాయం తీసుకురాగా, నేడు ఆదాయం లేకుండా చేశారని వివరించారు. టెండర్లకు కేవలం రెండు రోజులు గడువు ఇచ్చి



సొంతవాళ్లకు దోచిపెట్టారని ఆరోపించారు. ఏపీలో దోచుకో, పంచుకో, తినుకో పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజల ఆశలతో చెలగాటం ఆడారని, అబద్దాలకు రెక్కలు తొడిగారని విమర్శించారు. రూ. 10 వేలు జీతం అంటూ వాలంటీర్లను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 5 నెలలుగా సూపర్ సిక్స్ జాడే లేదని వెల్లడించారు. కనీసం బ్జడెట్ కూడా పెట్టలేని అసమర్థ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. ఓటు అన్ అకౌంట్‌తో ఇంత కాలం నడిచే ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడ లేదంటూ ఎద్దేవా చేశారు. ఇసుక, మద్యం,పేకాట క్లబ్బులు ఏ నియోజకవర్గంలో చూసినా విచ్చలవిడిగా కనిపిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యేకు, సీఎంకు ఇంత అంటూ కప్పం కట్టకుండా ఏ పని చేయలేని పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో అబద్దాలకు రెక్కలు కడతారని... ప్రజల ఆశలతో చెలగాటం ఆడతారని మండిపడ్డారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితిలో ఉంది... చేయాలని ఉన్నా... చేయలేకపోతున్న అని అంటారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి స్వరం వినపడకుండా చేస్తారు. మార్పు పేరుతో స్కాంలకు తెరలేపుతారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకకు సంబంధించి దారుణమైన స్కెచ్‌లు గీశారన్నారు. 141 నియోజకవర్గాలలో లారీ ఇసుక రూ.20వేలు ఉందన్నారు. ముప్పై నియోజకవర్గాల్లో ముప్పైవేల పైనే ఉందన్నారు. గత ప్రభుత్వం కన్నా రెండు, మూడు రెట్లు ఇసుక రేట్లు పెరిగాయన్నారు. అధికారంలోకి రాగానే లెఫ్ట్ రైట్ దోచేశారని ఆరోపించారు.

దసరా పండుగలో అందరూ నిమగ్నమై ఉంటే... రెండు రోజుల్లో 108 రీచ్‌లకు టెండర్ పిలిచారన్నారు. 'ఎవరైనా ఎప్పుడైనా ఇలా చేయడం చూశారా.. ఒక మాఫీయా తయారు అవ్వడం... ప్రభుత్వం దగ్గర ఉండి తమ వారి చేత దోపిడీ చేయించడం. ఆ తరువాత నీకు ఇంత... నాకు ఇంత అని పంచుకోవడం. 2014 నుంచి 2019 వరకు ఇదే పద్ధతి అమలు చేశారు. బీజేపీతో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి నిస్సిగ్గుగా దోపిడీ చేస్తున్నారు. వైసీపీ హయంలో కేంద్ర ప్రభుత్వ ప్లాట్ ఫాం మీద ఈ టెండర్లు పిలిచాం. పేరుకు మాత్రమే ఉచిత ఇసుక...ఎవరికి ఉచిత ఇసుక ఇస్తున్నారు. గతంలో వున్న రేటు కన్నా రెండు, మూడు రెట్లు ఎక్కువ రేటుకు ఇసుక అమ్ముతున్నారు' అంటూ జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఆప్ నేత సత్యేంద్ర జైన్‌కు భారీ ఉరట

## రెండేళ్ల తరవాత ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ,అక్టోబర్18(ప్రజాజ్యోతి): ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం ఢిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత



ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు గత నెల సుప్రీంకోర్టు (÷ూబూస।ప। అనీబీసబి) బెయిల్ మంజూరు చేయగా.. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17 నెలల పాటు జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్‌కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## బతుకమ్మతో సంస్కృతి చాలా గొప్పది

నార్నూర్ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి )
బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడం వల్ల సంస్కృతి కొనసాగుతుందని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మను



సందర్శించారు. బతుకమ్మనిమజ్జనం సందర్భంగా మహిళలకు 4000 (నాలుగు వేల రూపాయలు) అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్మన్కార్ బ్రిజులాల్,జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, పెసా చైర్మన్ రాథోడ్ సికిందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, తుడుం దెబ్బ నాయకులు మడావి మాన్కు, కాంతా రావ్ దుర్గే, అనిల్ నాయక్, గోవింద్ చౌహాన్, జాడే విజయ్, జాడే శ్యామ్ రావ్, సావన్, జాడే శివ, లాలా రాథోడ్, జాడే రుక్మ బాయి, తాయి బాయి, ఊర్మిళ, పాటిల్ సునీత, తులసి బాయి, జ్యోతి మరియు మహిళలు పాల్గొన్నారు.

## రిట్రోఫిటెడ్ మోటరజ్డ్ వాహనాల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక.

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 18. ( ప్రజాజ్యోతి ).
శుక్రవారం సాయంత్రం జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల



అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలోని జిల్లా స్క్రీనింగ్ కమిటీ, అర్హులైన వికలాంగులకు రిట్రోఫిటెడ్ మోటరజ్డ్ వాహనాల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. అధికారులు లబ్ధిదారుల ఎంపికకు హాజరైన వికలాంగుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, వికలాంగులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినిని అభినందించిన కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 18 ( ప్రజాజ్యోతి ).
జిల్లా కేంద్రంలోని స్థానిక వేదం గ్లోబల్ స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని చిన్నోళ్ల ప్రశస్తిని 'ఇండియా ఈస్ ఆస్' స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన భారతదేశపు



ప్రీమియర్ క్రియేటివిటీ నేషనల్ అండ్ ఇంటర్ స్కూల్ పెయింటింగ్, రైటింగ్ పోటీల్లో భాగంగా పవిత్ర స్వేచ్ఛ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జాతీయస్థాయిలో మూడవ స్థానంలో నిలచి ఉత్తమ ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థిని చిన్నోళ్ల ప్రశస్తి జాతీయస్థాయిలో మూడవ స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినికి, ఆమెను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, ప్రవళిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పరిశ్రమల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలి ౼కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 18.( ప్రజాజ్యోతి ).
శుక్రవారం సాయంత్రం జిల్లా పాలనాకార్యలయం లోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ, టీఎస్ ఐపాస్ వెబ్ సైట్ లో నూతన పరిశ్రమల కోసం వచ్చిన దరఖాస్తులకు అనుమతుల జారీ పారదర్శకంగా ఉండాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తులు, అనుమతి, తిరస్కరణ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నియమాలు పాటించిన వారికి మాత్రమే పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం కల్పించాలన్నారు. సంబంధిత అన్ని ధృపత్రాలు జాగ్రత్తగా సరిచూడాలన్నారు. ఒకవేళ దరఖాస్తును తిరస్కరించినట్లయితే వాటికి గల కారణాలను దరఖాస్తు ఫారంలో పొందుపరుచలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల నుంచి దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ మండల కార్యాలయాల్లో ఈ పథకంపై అవగాహన కలిగేలా సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నరసింహారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

### మాజీ మంత్రులు హరీష్ రావ్, కేటీఆర్ ప్రజా ప్రభుత్వం పై దు ష్ప్రచారం మానుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,రాష్ట్ర మత్స్య శా ఖ చైర్మన్ మెట్టు సాయికుమార్

కడెం,అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):
మత్స్యకారుల సంక్షేమానికి రా ష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంద ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర మత్స్య శా ఖ చైర్మన్ సాయికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మత్స్య శాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికు మార్ తో కలిసి కడెం డ్యాంలో చేప పిల్లలను విడుదల చేశా రు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వం పై, మత్స్యశాఖ పై బిఆర్ఎస్ అగ్ర నేతలు హరీష్ రావు, కేటీ ఆర్ లు చేస్తున్న తప్పుడు ప్ర చారం మానుకోవాలన్నారు. గ త పది సంవత్సరాలు అధి కా రంలో ఉండి ఏమి అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చెరువులో చేపలు లేవంటూ ప్రచారం చేయడం సమంజసం కాదని, అనుమా నాలు ఉంటే చెరువులో దూకి చేపలు ఉన్నాయో లేవో తెలు సుకోవాలన్నారు.
రాష్ట్ర ప్రభు త్వం మత్స్యకారులకు వంద శాతం రాయితీతో చేప పిల్లల ను అందిస్తుందని అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృ ద్ధి చెందెందుకు ప్రభుత్వం ప్రత్యే క కృషి చేస్తుందని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యం గా ప్రజా ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో చేపల పెంప క కేంద్రం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. అనంతరం మ త్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో పాటు అధి కారులతో కలసి పడవలో ప్ర యాణిస్తూ కడెం ప్రాజెక్టును వీక్షించారు. ప్రాజెక్ట్ విశిష్టతను మ త్స్య శాఖ చైర్మన్ కు ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం కడెం మండలంలోని పెద్దూరు గ్రామంలో వడ్లు కొనుగోలు కేం ద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే కేంద్రాల వద్దే అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి,ఎంపీడీవో అరుణ, తహసిల్దార్ సుజాత, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు సతీష్ రెడ్డి, పిఎసిఎస్ చై ర్మన్ శైలజ రమేష్ రావు, జిల్లా కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షుడు ర మేష్ వర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ యాద వ్, తరి శంకర్, దుర్గ లచ్చన్న, బొడ్డు గంగ న్న, అధికారులు,కాంగ్రెస్ పార్టీ



భవాని, ముస్కు రాజు, పడిగేలా బూష న్, ఆకుల నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

## గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి

### టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 18 ,( ప్రజాజ్యోతి ).
హైదరాబాదు టీజీపీఎస్సీ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్-3 పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షకు సంబంధించి జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ వ్యవహరిస్తారని తెలిపారు. అన్ని జిల్లాల్లో స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సరిపడినంత ఫర్నిచర్, విద్యుత్, ఇతర సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. టీజీపీఎస్సీ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలను కేటాయించాలన్నారు. పరీక్ష నిర్వహణకు సరిపడినంత సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి అన్ని సౌకర్యాలు సరి చూసిన తర్వాతనే పరీక్షా కేంద్రాలకు అనుమతులివ్వాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, గ్రూప్-3 పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పకడ్బందీగా పరీక్షా కేంద్రాలను ఎంపిక



చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త గంగారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్క జన్మదిన వేడుకలు..

మందమర్రి , అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ) :
మందమర్రి పట్టణంలోని నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి కేంద్రంగా శుక్రవారం



మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులందరూ ఒక్కచోటకు చేరి కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సుమన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై చెరగని ముద్ర వేసింది బాల్క సుమన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సంపత్, జంగిల్ రవేందర్, రాజశేఖర్, బొరిగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి)







ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పర్యాటక శాఖ అధికారి రవి కు మార్ ఆధ్వర్యంలో స్థానిక టిటిడిసి లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ముఖ్య అతిథితులుగా హాజరైన జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి లు జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యాటక రంగం, చ రిత్ర పై విద్యార్థులకు అవగాహన ఉండాలని, ప్రతీ ఒక్కరూ చరిత్ర, సాంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. స్థానిక టిటిడిసి లో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యా టక దినోత్సవాన్ని పురస్కరిం చు కొని ముఖ్య అతిథిగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా హాజ రై మాట్లాడుతూ పర్యాటక రంగ ప్రాధాన్యత దీని ద్వారా జరిగే ఆర్థిక అభివృద్ధి పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు తమ త మ ప్రాంతాలలో చారిత్రక ప్రదే శాలను గుర్తించి వాటి వాటి విస్తరణకు కావలసిన సూచనల ను అందించుటకు కృషి చేయాలని సూచించారు . చారిత్రక ప్రదేశాల ద్వారా భవిష్యత్తు తరాలకు ఆ ప్రాంతం యొక్క గొ ప్పతనం, విశిష్టత వాటి అభివృద్ధి కి ఉప యోగపడుతుం దని , గతం లో ఉన్న చరిత్రను మరచిపోకుండా వాటిని కొన సాగించాలని , జిల్లాలో ఎన్నో చారిత్రక, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ప్రతీ ఒక్క ప్రదేశానికి ఒక విశిష్టత ఉందని, వి ద్యార్థులు వాటిని తప్పకుండా సందర్శించి వాటి ప్రాముఖ్యత ను తెలుసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలిపారు. ఈ సం దర్భంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వ క్తృత్వ పోటీలు, డ్రాయింగ్ పో టీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిం చి అభినందించారు. అంతకు ముందు ప్రపంచ పర్యాటక దినో త్సవాన్ని పురస్కరించుకుని టిటిడిసి లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను జిల్లా పాలనాధికారి ఆలనాటి ఫోటోలను తిలకించి వివరాలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్ లో 1, 2, 3, కల్చరల్, వైల్డ్ లైఫ్ కేటగిరి లలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, విద్యా శాఖ అధి కారి ప్రణీత, డివై ఎస్ ఓ వెంకటేశ్వర్లు, డిపిఆర్ ఓ తిరుమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై మంత్రి స్పందన ?

కొమరం భీమ్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి :
కొమురం భీం జిల్లా కేంద్రంలో గల పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రికి వినతి ప్రభుత్వ అధికారుల తీరుపై అసంతృప్తి అధికారుల సమన్వయంతో పనిచేయాల్సిన అధికారులు విధి నిర్లక్ష్యానికి పాటుపడడంతో జిల్లాలో ప్రజా సమస్యల పట్టింపు కరువాయే



సాక్షాత్తు మంత్రికి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కారం అయ్యేనా ఎందుకింత నిర్లక్ష్యం ఆదివాసి ప్రాంతం అమాయక ప్రజల సమస్యలు తీరేదిన్నెడు ఇప్పటికైనా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా ప్రజా సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరిన డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశెల కార్తీక్ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## జీవో నెం 29 రద్దు చేయాలని డిమాండ్

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్


టేకులపల్లి,అక్టోబర్ 18, ప్రజాజ్యోతి : సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయం ఎదురుగా జీవో నెంబర్ 29 రద్దు పరచాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు జీవో నెంబర్ 29 వల్ల గ్రూప్ వన్ అభ్యర్థులకు విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి అన్యాయం జరుగుతుంది అనివారు ఆరోపించారు. ఈ రాష్ట్రంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారానే ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రూప్ వన్ పరీక్షలు ఈనెల 21వ తేదీ నుంచి



నిర్వహించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో అగ్రవర్ణాలకు పట్టం కట్టాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని వారు ఆరోపించారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ గ్రూప్ వన్ అభ్యర్థులు హైకోర్టులో దాదాపుగా 20 కేసుల వరకు వేసి ఉన్నారు కానీ వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా హడావిడిగా ఈ గ్రూపు వన్ పరీక్షలను ఎలాగైనా నిర్వహించాలని పట్టుదలతో ముందుకు వెళ్లడం చాలా సిగ్గుచేటు ఒకవైపు అభ్యర్థులు హైకోర్టులో వేసిన కేసులు క్లియర్ అయిన తర్వాతనే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తా ఉంటే మరోవైపు ఈ రాష్ట్ర ప్రభుత్వం తన పంతాన్ని నెగ్గించుకోవడం కోసం అభ్యర్థులను బలి చేస్తుందనివారు ఆరోపించారు. అగ్రవర్ణాలకు ఈ రాష్ట్రంలో ఆరు శాతం ఉన్నవారికి10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు సామాజికంగా వివక్షతకు గురి అయిన కులాలకు విద్యాపరంగా సామాజికంగా వెనుకబడిన కులాలకు రాజ్యాంగ నిర్మాతలు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసింది. రిజర్వేషన్ ఇవాళ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కకుండా చేస్తున్నారుఅనివారు ఆరోపించారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఉపయోగించుకొని నేటి వరకు ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరినీ ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ డబ్ల్యూ ఎస్ టిక్కెట్లు జారీ చేశారా లేదా అని నిగ్గు తేల్చాలి అక్రమంగా సర్టిఫికెట్ పొందిన వారికి ఉద్యోగం నుంచి తొలగించి వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి అనిఆరోపించారు. ఆ సర్టిఫికెట్ జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నేటి వరకు వారు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలి ఆయా స్థానాలలో ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ,ఎస్టీ,బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి సేవాలాల్ సేన డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే ఒకటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు నిలిపివేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్,పవన్, రమేష్ నాయక్, పవన్ నాయక్,దేవేందర్ నాయక్,సురేష్ నాయక్,బాలు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆమడదూరం కొమరం భీం జిల్లా

కొమరం భీమ్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి
ఆదివాసి ప్రాంతం అడవుల తల్లి జిల్లా అభివృద్ధికి కావలసిన సహజ వనరులు సహజ సంపద కలిగిన నేటికి అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఆసిఫాబాద్ ప్రాంతం అనడంలో సందేహం లేదంటున్న స్థానికలు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రాంతం మారే దేన్నడు అభివృద్ధికి కావలసిన సహజ సంపదను నాయకుల దోపిడీకి బలవుతున్న ప్రాంతం ఇంకెప్పుడూ అభివృద్ధి బాట పట్టేది ఎన్నడు జిల్లాలో గల సహజ సంపద లో జిల్లాకు రావలసిన వాటా జిల్లా అభివృద్ధికి చేయకుండా దోపిడీకి గురవుతున్న వైన్యం ఇప్పటికైనా నూతన ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సమన్వయంతో అభివృద్ధి దిశగా ముందుకు నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రజా అవసరాలను ప్రత్యేక పరిశీలనలో జిల్లా అధికార యంత్రాంగం పనిచేసి జిల్లాలో అంతర్గత రోడ్లు నిర్మాణాలు తక్షణమే చేపట్టి అభివృద్ధికి తోడ్పాటునందించాలి ఆనాటి నైజం కాలం నాటి ఆర్టీసీ బస్టాండ్ నేటికి కూడా అలానే ఉండడం పల్లెలకు పల్లె వెలుగు ఆర్టీసీ బస్సుల ప్రయాణం చేపట్టి ప్రజా అభివృద్ధి కొరకు ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రజలకు సకాలంలో ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన అవసరం పథకాలపై అవగాహన ప్రజల్లో ముమ్మాటికి అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ప్రజా చైతన్యాన్ని నింపి ప్రజా అభివృద్ధి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉంది



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి మండలం అక్టోబర్ 18 ప్రజాజ్యోతి.** రాయపర్తి మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎదునూరి బన్ని, మరియు ఎర్ర చింట్టు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మరణించగా,శుక్రవారం వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమండ్ల యశ్విని ఝాన్సీరెడ్డి .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, రవీందర్ రెడ్డి, ముద్ర పోయిన వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## బాధిత కుటుంబాలని పరామర్శించిన

✻ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**శాయంపేట,అక్టోబర్18 ప్రజా జ్యోతి:** మండల కేంద్రానికి చెందిన వలపదాసు చంద్రమౌళికి ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ కాగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి శుక్రవారం వారిని పరామర్శించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం శాయంపేట మండల రిపోర్టర్ గన్ను సంతోష్ తల్లి ధనలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దైర్యం చెప్పారు. అనంతరం పత్తిపాక గ్రామానికి చెందిన దామెర మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకొని వారి ఇంటికెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి ఆసరాగా ఆర్థిక సహాయం అందజేశారు. సాధనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగా సమ్మయ్య తల్లి సాంబలక్ష్మి ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరమర్శించారు. వీరితో పాటు శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, శాయంపేట మాజీ ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, శాయంపేట మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొమ్మల శివ, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దైనంపల్లి సుమన్, కరణ్ బాబు, కూతాటి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, పత్తిపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి తుడుం రవీందర్, తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం

✻ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



**రాయపర్తి మండలం, అక్టోబర్ 18 ప్రజా జ్యోతి.** పేదింటి ఆడ పిల్లలకు వరం లాంటిది కళ్యాణ్ లక్ష్మి పథకం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను ఆమె అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** జిల్లాలో పనిచేయుచున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల మంజూరు కొరకు కృషి చేస్తున్నట్లు టీయూడబ్ల్యూజే, (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామ్ చందర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని బల్దియా ఆవరణలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు ఫారాలను వరంగల్ టియుడబ్ల్యూజే (ఐజెయు) నాయకులతో కలిసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరాం రామచందర్, మట్ట దుర్గ ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఈ సీ మెంబర్ విజయరాజ్, ఐజెయు జిల్లా ఉపా ధ్యక్షులు పూర్ణ వెంకన్న , వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్ల అశోక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆడేపు సాగర్, ఐ జె యు జిల్లా నాయకులు శ్రీధర్, బాలాజీ, సురేష్, అజయ్, వెంకన్న, సతీష్, కుమారస్వామి, సతీష్, శ్రీహరి, అమీర్, శంకర్, కృష్ణ, శ్రీనివా స్, బాబర్, శ్యామ్, నరసయ్య, రాజు, ముమెన్, గణేష్, మురళి, కృష్ణ ప్రసాద్, రమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

✻ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



**రాయపర్తి మండలం అక్టోబర్ 18 ప్రజాజ్యోతి.** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ మరియు పి.ఏ.సి.ఎ స్,ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలుప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి., మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి,అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణిలు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు, ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు,ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారుల

## అభివృద్ధి పథంలో పెంచికలపేట సొసైటీ



✻ 3.38 కోట్ల రుణాలు మాఫీ

✻ రైతులకు అందుబాటులో ఫర్టిలైజర్స్

**ఆత్మకూరు, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది. లాభాలు ఆర్జిస్తూ, రైతులకు సేవలందిస్తూ చైర్మన్ సహకారంతో ముందుకు పోతుంది.చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ పోతరాజు రాజు సహకారంతో సంఘం అభివృద్ధిలో ముందుకు వెళుతుంది. 11 మంది డైరెక్టర్లు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. సంఘంలో 518 మంది రైతులకు 3.38 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. ఇందులో నుండి మాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేశారు. 411 మంది రైతులకు 3.58 కోట్ల రుణాలు తిరిగి అందించారు. కరోనా సమయంలో రైతులకు కొత్త రుణాలు అందించారు. కరోనా సమయంలో రుణాలు పొందిన రైతులు అందరికీ మాఫీ అయినట్లు తెలిపారు. పెంచికలపేట సొసైటీ పరిధిలోని రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఈ సంవత్సరం ఫర్టిలైజర్ ద్వారా 50 లక్షల బిజినెస్ చేసినట్లు సొసైటీ సీఈవో లక్ష్మీయ్య తెలిపారు. ప్రతి రైతుకు అన్ని రకాల ఎరువులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచారు. పెంచికలపేట సొసైటీ పరిధిలో ఆరు వడ్ల కొనుగోలు కేంద్రాలు, రెండు మేజ్ కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి సంవత్సరం రైతుల నుండి పంట సీజన్లో కొనుగోలు సెంటర్ ఏర్పాటుచేసి కేంద్రాలు నడిపిస్తున్నారు. కొత్తగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి రూపాయల వరకు రైతులకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని సొసైటీ సీఈవో తెలిపారు. ఇప్పటివరకు 19 మంది రైతులకు 17 లక్షల కొత్త రుణాలు మంజూరు చేశామన్నారు. ఇంకా 60 మంది లోన్ ఫైల్స్ ప్రాసెస్ లో ఉన్నట్లు ఆయన తెలిపారు. కొత్తగా రుణాలు కావాలనుకునే రైతులు పెంచికలపేట సొసైటీని ఆశ్రయించాలనే తెలిపారు. ఇంకా 60 లక్షల రూపాయల లోన్లు ఇవ్వటానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. చైర్మన్ సహకారంతో సంఘం అభివృద్ధి చేస్తూ రైతులకు అనుకూలంగా బడ్జెట్ తీసుకువచ్చి రైతులకు సేవలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చైర్మన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బడ్జెట్ తీసుకు వస్తున్నట్లు సీఈవో తెలిపారు.సొసైటీకి నూతన బిల్డింగ్ మంజూరు అయింది. ఆఫీసు మరియు గోడౌన్ నిర్మించడానికి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో పర్మిషన్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. త్వరలోనే నిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి.

**రాయపర్తి మండలం మక్టోబర్ 18 ప్రజా జ్యోతి.**రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం. అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్ఎస్వీన్ రెడ్డి అన్నారు.శుక్రవారంరాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ మరియు పిఏసిఎస్,ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి మరియు వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించ కోవాలని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు, రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు, ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణ మాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పె ట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు, ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలు మోసాలకు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


✻ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం అమ్ముకోవాలి

✻ హనుమకొండ జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**భీమదేవరపల్లి అక్టోబర్ 18 ప్రజాజ్యోతి.** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల లోని కొత్త కొండలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతుల ధాన్యం కు ప్రభుత్వ మద్దతు ధరను వర్తిస్తుందని అన్నారు., రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. అమ్మిన 48 గంటలలో రైతులకు డబ్బులు చెల్లిస్తామన్నారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతు లు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మా ర్పులను దృష్టిలో పెట్టుకొని అధికారుల తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఐకెపి సెంటర్ ప్రారంభించడానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ వెంక రెడ్డికి అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటానితో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.ఇందిర క్రాంతి పథకం (ఐ కే పి) ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చేసిన హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి కి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, సీనియర్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, కొలుగురి రాజు, ఆదరి రవీందర్, గజ్జల సురేష్, శంకర్, గుర్రాల భాస్కర్ రెడ్డి, పూదరి రవీందర్ , కంకల సమ్మయ్య,కొంగుండ సమ్మయ్య,చింతరాజు, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. డీఆర్డీవో నాగ పద్మజ, డి ఎం మహేందర్, డి పి ఎం ప్రకాశం, ఏపీ డి శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎంపీ ఓ నాగరాజు,డిప్యూటీ తహసిల్దార్ సూర్య నాయక్,ఏపీఎం దేవానంద్, ఆర్ఐ రాజు,వ్యవసాయ అధికారిని పద్మ, ఏ ఈ ఓ లు సుమలత, సాధన, సీసీలు కర్నాకర్, సదానందం, నాగమణి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, వివో అధ్యక్షులు కవిత, శ్రీజ, స్వరూప, సెంటర్ ఇన్చార్జి వివో ఏ సోనీ, కొత్తకొండ చంటయ్యపల్లి వివో ఏ లుఅమరావతి, పద్మ , సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ నిరసన దీక్ష



-డక్కలి పోరాట సమితి రాష్ట్ర సభ్యులు కర్నె వెంకటేష్

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 18 ( ప్రజాజ్యోతి ) :** డక్కలి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 21న ఇందిరా పార్క్ హైదరాబాదులో జరిగే ఎస్సి 57 ఉప కులాల నిరసన దీక్షను విజయవంతం చేయాలని జాతీయ అధ్యక్షులు బైర్ వెంకటేశం ఆదేశాల మేరకు శుక్రవారం స్టేషన్ ఘనపూర్ లో డక్కల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నె రామారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని, ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప కులాలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఉప కులాలకు నిరుద్యోగులకు 70% సబ్సిడీతో కూడిన బ్యాంకు సూరిటి లేకుండా రుణాలను కార్పొరేషన్ ద్వారా అందించి ఉపాధిని కల్పించాలి.ఇంత కాలం చట్ట సభల మెట్లు ఎక్కని దళిత ఎం బి ఎస్ స్సి .ఉప కులాలకు ఎస్సి కమిషన్, ఎమ్మెల్సీ, రాజ్యసభ ఇతర నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ జిల్లా పరిషత్ స్థానాలలో మాకు అవకాశం కల్పించాలి. మా డక్కలి కులాన్ని ఎస్సి ఏ గ్రూపులో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాకూరి లింగరాజు, రాష్ట్ర ఉపాధ్య క్షులు బాణాల మొగిలి, బాణాల రాజయ్య, కర్నె వెంకన్న, రాష్ట్ర సభ్యులు, నష్కల్ మాజీ సర్పంచ్ కర్నే రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు డక్కల సంఘం వారు అందరూ వచ్చి విజయవంతం చేయగలర ని వారు కోరారు.



## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసినజాయింట్ కలెక్టర్

**భీమదేవరపల్లి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి...** అంగన్వాడి కేంద్రాన్ని అనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. కొత్తకొండ 1 అంగన్వాడీ సెంటర్ లో స్క్రీనింగ్ కార్యక్రమం లో భాగంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తకొండ అంగన్వాడి 1 సెంటర్ లో పిల్లల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టాలని సూచించారు. చిన్నపిల్లలు అంగన్వాడి సెంటర్లలో ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా అంగన్వాడి టీచర్లు పాఠశాలలో తగిన రికార్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అంతేకాకుండా ప్రతి సెంటర్కు విద్యుత్ సౌకర్యం కలిగించేలా కృషి చేస్తానన్నారు. ముల్కనూర్ సెంటర్లలో పనిచేస్తున్న కిరాయి అంగన్వాడి కేంద్రాలకు తొందర్లోనే సొంత భవనాలను నిర్మిస్తామని అన్నారు. అక్షయపాత్ర ద్వారా పంపిణీ చేస్తున్న భోజనాలు నాణ్యత లేదని చిన్నపిల్లలకు పోషకాహార నియమాలు పాటించడం లేదని పలువురు జెసి కి తెలిపారు.అక్షయపాత్ర ద్వారా పంపిణీ చేస్తున్న భోజనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలకు పంపిణీ చేసే కోడిగుడ్లు ,భోజనం సరిగా ఉండటం లేదని స్థానికులు తెలిపారు. పాఠశాల మధ్యాహ్నం భోజనాన్ని ఈ సందర్భంగా జెసి తనిఖీ ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ జయంతి , సీడీపీఓ స్వరూప, డి సి సుమలత , ఆర్ బి ఎస్ కే డాక్టర్ మనోహర్, డాక్టర్ ప్రణిత , డాక్టర్ మోనిక ఎంపీడీవో వీరేశం , ఎంపీ ఓ నాగరాజు , పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్స్ అనితాదేవి, శిరీష, సుజాత, అంగన్వాడీ టీచర్స్, గాజుల రమా ,వెంకటమ్మ, ఎర్రబెల్లి రమ, ఏఎన్ఎం సత్యవేద, ఆశ కార్యకర్తలు,తల్లులు , పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

✻ ఉద్యోగులకు డి.ఏ లు మంజూరు చేయాలి

✻ కానుగంటి రంజిత్ కుమార్ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

**కొడకండ్ల / జనగామ , అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** మార్చి 2025 లో జరగబోయే వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజక వర్గ ఓటర్లుగా ఉన్నత విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొడకండ్ల మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షులు పి. వెంకటాద్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 01/11/ 2018 నుండి 01/11/ 2024 వరకు గల ఆరు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, కె.జి.బి.వి లు, గురుకులాలలో పని చేసిన, చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటర్లుగా నమోదు చేసుకోనుటకు అర్హులు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న ఐదు డి.ఏ లను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఎంఈవో, డిఐఈటి / సిటిఈ కళాశాలల అధ్యాపకుల పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, గురుకుల పాఠశాలల టైమ్ టేబుల్ సవరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన ఉపాధ్యాయులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నూతన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాటుపడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, గాజుల రవి, యం. డి సలవుద్దీన్, మండల అధ్యక్షులు పి. వెంకటాద్రి, మండల ప్రధాన కార్యదర్శి వంగాల సోమయ్య, మండల నాయకులు సి.హెచ్ కనకరాజు, ఆర్. శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా డాక్టర్ యాదగిరిరావు..



ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా డాక్టర్ టి. యాదగిరిరావు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను శుక్రవారం నియమించింది. కాకతీయ విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం లో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేసిన యాదగిరిరావును టీయూ వీసీ గా నియమించారు. హన్మకొండకు చెందిన యాదగిరిరావు కాకతీయ యూనివర్సిటీ లో యూజీసీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గా, సోషల్ సైన్స్ కు డీన్ గా, బోర్డ్ ఆఫీస్ స్టడీస్ కు చైర్మన్ గా, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధ్యాపకుడిగా 2021లో అవార్డు పొందారు. రవీందర్ గుప్తా ఏసీబీకి చిక్కిన తరువాత ఐఏఎస్ అధికారులే ఇన్చార్జి వీసీలుగా పనిచేశారు. కాగ డాక్టర్ టి. యాదగిరిరావు నియమించడంతో పలువురు ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు.

## సిపీ కల్మేశ్వర్..ఏడో బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని

*సెంట్రల్ సర్వీసెస్ కు బదిలీ..





ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో : పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, ఏడో బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్ పై పంపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2012 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కల్మేశ్వర్, రోహిణి ప్రియదర్శిని భార్యాభర్తలు. కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లేందుకు అనుమతించాలని వారివురు దరఖాస్తు చేసుకున్నారు. సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి అసిస్టెంట్ డైరెక్టర్లుగా ఇద్దరిని నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న ప్రధాన కార్యదర్శి



రామారెడ్డి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రం లోని ఇసనపల్లి రామారెడ్డి ఇరు గ్రామాలలో వెలిసిన దక్షిణ కాశీగా పిలవబడే పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి వారిని దర్శించుకున్న పిఆర్ టియుటి ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, డిస్ట్రిక్ ప్రెసిడెంట్ కుషాల్, సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, వీరితోపాటు రామారెడ్డి మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాజు ,అనిల్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ ముదిరాజ్, శ్రీనివాస్, వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు సతీష్, శేట్య, జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.

## ఎంబీబీయస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



నాగిరెడ్డిపేట్, అక్టోబర్18(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య కుమార్తె బెస్త కావేరి వరంగల్ లోని ఫాదర్ కొలంబస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో ఎంబీబీఎస్ లో సీటు సంపాదించడంతో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం గోపాల్ పేట్ లోని తన నివాసంలో ఆమెను శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.భవిష్యత్ లో చక్కగా చదివి,పేద ప్రజలకు వైద్య సేవలందించాలని కోరారు.బెస్త కావేరి క్రమశిక్షణతో తీర్చిదిద్ది, చదువులో సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని రాధా విఠల్, గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుధాకర్ మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,నాయకులు ఫారుక్, ఖలిం పాల్గొన్నారు.

## వికలాంగులకు అవకాశం కల్పించాలి

బిక్కనూర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి) జిల్లా వివిధ గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో వికలాంగుల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుర్రబా ల్ రెడ్డి, కోరారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని ఆయన స్వగ్రామంలో కలిసి శాలువాకప్పిసత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం సభ్యులు రాములు, రాజమౌళి, నాగరాజు, ఉడుత సిద్ధ రాములు తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

*ఏఐకేయంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వర రావు




ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి : భారత వ్యవసాయ అనుబంధ రంగాల రక్షణ కోసం స్వామినాథన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుఏఐకేయంస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.వ్యవసాయ అనుబంధ రంగాలు-- ప్రభుత్వ వైఖరి అనే అంశంపై జిల్లా కమిటీ అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్ఆర్భవన్లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదంటూ రైతు వ్యతిరేక విధానాలు అవలంబి స్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నేను కూడా రైతుల చట్టాలు తెచ్చి సామ్రాజ్యవాదులకు దాసోహం చేస్తోందని ఆయన తెలిపారు.నేడు సామ్రాజ్యవాదుల చేతుల్లో ఆరు కోట్ల ఎకరాల భూమి బందీ చేయబడిందని ఆయన తెలిపారు. రైతంగంపండించిన పంటలకు గిట్టుబాటు ధర కట్టు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరం కాగా మూడు కోట్ల టన్నుల ఆహారం తెలిపారు. వరి నుండి 33 రకాల ఆహార ధాన్యాలు పప్పులు పంట మార్పిడికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఆకలి సూచికలో దేశం 107వ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. దేశంలో 14 కోట్ల జనం ఆకలితో బాధపడుతున్నట్లు ప్రకటనలు చూస్తే బాధ కలుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు రుణమాఫీ పూర్తిగా అందరికీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా కూడా తొందరగా జమ చేయాలని ఆయన కోరారు. అన్నదాతను అవస్థలకు బలి చేయకుండా ప్రైవేటు అప్పుల నుండి కాపాడాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు రైతాంగం 54.7% ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షలు రైతు కూలీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన కోరారు. 144 కోట్ల జనాభాలో నేడు 74 శాతం మందికి పోషక హారాలు లభించక ప్రతి యేటా 12 లక్షల మంది మరణిస్తున్నారని ఆయన తెలిపారు. నీటి కోసం, ప్రాజెక్టుల కోసం, వ్యవసాయ రంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించి కేంద్ర రాష్ట్ర పాలకులను కళ్ళు తెరిపించాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డిచ్పల్లి రైతు కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ నాగయ్య, రైతు కిరణ్ కుమార్,ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి, నాయకులు పర్వయ్య, మోపాల్ చిన్నయ్య, గోపాల్, పీ మార్క్స్, విఠల్, అర్ .బాబురావు కామారెడ్డి జిల్లా నాయకులు నర్సన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు దాసు, శివకుమార్, రాజేశ్వర్, ఆకుల అరుణ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి



* తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి....

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు, డిసెంబర్ 15,16 తేదీలలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓ.ఎం.ఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు.గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. కామారెడ్డి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 8300 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

* రక్తదానానికి యువకులు ముందుకు రావాలి...
* కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియ చంద్రశేఖర్ రెడ్డి..



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఈ ఆదివారం జిల్లా కేంద్రం లోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 01వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,15 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ లు రావడం జరుగుతుందని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు, ఎస్ ఆర్ కె డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ దత్తాద్రి,రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి వద్దకే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు

రాజంపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి నియోజకవర్గ రాజంపేట మండల పరిధిలోని బసవన్న పల్లి ఆర్గొండ కొండాపూర్ గుండారం గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ అందజేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇంటి వద్దకే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు, రూపాయి ఖర్చు లేకుండా లబ్ధిదారుల వద్దకు వెళ్లి 18 చెక్కులు అందజేశామని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, పేర్కొన్నారు. లబ్ధిదారులు.ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ అపర్ణ, తహసిల్దార్ అనిల్ కుమార్, ఆర్ ఐ, నిజాముద్దీన్, ఎంపీడీఓ రాజేశం, ఎంపీ ఓ రఘురాం,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, బన్సీలాల్,జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, సెక్రటరీ సంజీవ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు, సహదేవ్, మండల యూత్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, గ్రామల అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, విజయ్ రెడ్డి, సాయిలు, నరేందర్, సిద్దిరాం రెడ్డి ,యూత్ అధ్యక్షులు నరేష్, భాస్కర్, విజయ్, సీనియర్ నాయకులు,ముత్తి రమేష్,సభాకర్ రెడ్డి,తుల రవి, బలెందర్,బండారి శ్రీనివాస్, శ్యామ్సన్, నరేందర్, శ్యామయ్య లక్ష్మన్, సాయిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



నాగిరెడ్డిపేట్,అక్టోబర్18(ప్రజాజ్యోతి): మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి విద్యార్థులకి క్రీడా దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆటలలో ప్రతిభగల విద్యార్థులు రాణించేందుకు, ఆటలతో విద్యార్థులు మానసిక ఉల్లాసం పెంపొందించవచ్చని, క్రీడల్లో సక్రమంగా రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగం పొందవచ్చని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.దాదాపు 30 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి, నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్,గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షులు శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారూక్ సాబ్, సుధాకర్,గులాం హుస్సేన్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాభాత్ కృష్ణ ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నిబంధ నలు!




ఉమాశేషారావు వైద్య,లెక్చరర్ ఇన్ పాలిటిక్స్

బిక్కనూర్ అక్టోబర్ 18,(ప్రజా జ్యోతి). ఫారం-19ను తహసీల్దార్ లేదా ఆర్డీవో కార్యాలయాల్లో పొందవచ్చు. ప్రైవేట్ గా ముద్రించిన దరఖాస్తులు,ఎన్నికల సంఘం వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్నవి కూడా చెల్లుబాట వుతాయి. విద్యాసంస్థలో పని చేసిన అనుభవ సర్టిఫికెట్ పై అధికారిసంతకం చేయించి ఫారంతోజతచేయాలి.తప్పుడు ధ్రువీకరణ, సమాచారంతో దరఖాస్తు చేస్తే ప్రజాప్రతినిధ్య చట్టం 1950, సెక్షన్ 31 ప్రకా రం శిక్షార్హులు.2024 నవంబర్ 1వ తేదీ నాటికి ముందున్న ఆరేళ్లలో 01 నవంబర్ 2018 నుంచి 31 అక్టోబర్ 2024 వరకుమూడేళ్లకు తగ్గకుండా ఉన్నత పాఠశాల ఆ పైస్థాయి విద్యాసంస్థల్లోఉపాధ్యాయులు,అధ్యాపకులుగా పనిచేసి ఉండాలి. మూడేళ్లపాటుక్రమం తప్పకుండా ఉండనక్కర్లేదు.ఉపాధ్యాయుడు రెగ్యులర్ ఆడ్ హక్ గా నియమించబడి ఫుల్ టైం ఉపాధ్యాయునిగా ఉండాలి. పార్ట్ టైం ఉపాధ్యా యులు టీచర్లుఓటర్లుగా అర్హు లు కారు.అర్హులైన వారందరు https://ceotserms2. telangana. gov.in/mlc/form19.aspx వెబ్సైట్లో దరఖాస్తు చేయాలి. ఫొటో, సర్వీస్ సర్టిఫికెట్ అప్లోడ్ చే యాలి. వెరిఫికేషన్ అధికారి వస్తే సర్వీసు సర్టిఫికెట్ ఒరిజి నల్ చూపాలి. పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ గా ఆఫ్ లైన్ లోను ఆన్ లైన్ లోను నమోదు కావచ్చు.దేశంలోని గుర్తింపు పొందిన విశ్వవిద్యా లయం నుండి డిగ్రీ పూర్తి చేసి మూడు సంత్సరాలు పూర్తి అ యిన వారు అర్హతకలిగిఉంటా రు.భారత ఎన్నికల సంఘం వెబ్సైట్ లోకి వెళ్లి ఎపిక్ కార్డ్ నెంబర్ ,మీ వివ రాలు డిగ్రీ చదివిన యూని వర్సిటీ ఒక్క ఫోటో నిర్ణిత పద్ధతి లో అప్లోడ్ చెయ్యాలి.లేదా నిర్ణిత దరఖా స్తు పూర్తి చేసి మీకు సంబం ధించిన ఎం.ఆర్.ఓ లేదా ఆర్.డి.ఓ అఫిస్ లో ఆధార్ కార్డ్ జిరాక్స్, డిగ్రీ మెమో ,ఒక ఫోటో జత చేసి నవంబర్ 6 వ తేదీ వరకు సమర్పించాలి.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్ లను వేగవంతం చేయాలి

* కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్....



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 18 ప్రజాజ్యోతి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్ లను వేగవంతం చేయాలని కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లాల కలెక్టర్లు, ఐ.టి. ఐ. ప్రిన్సిపల్స్ తో కార్మిక, ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా అడ్మిషన్ల ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లతో కలిసి విస్తృత ప్రచారం చేసి వెంటనే అడ్మిషన్స్ పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు కోర్సులకు సంబంధించిన సీట్ల వివరాలను ప్రచారం చేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్లను పూర్తి చేయాలని ఐ.టీ. ఐ. ప్రిన్సిపల్స్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఐ.టీ. ఐ. కన్వీనర్ జి. ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కాలనీలో ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

* చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి...



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) కామారెడ్డి పట్టణంలోని వడ్డెర కాలనీ 42వ వార్డులో ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ,స్కూల్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్కూల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహారం గురించి అడిగి తెలుసుకొన్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. అలాగ్ పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటం లేకపోవడంతో వెంటనే మున్సిపల్ చైర్మన్ తెప్పించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంఈఓ ఎల్లయ్య, కౌన్సిలర్లు. చాట్ల వంశీకృష్ణ, పాత శివ కృష్ణమూర్తి, శానిటైజర్ ఇన్స్పెక్టర్ పర్వేజ్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

తాడ్వాయి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) కడుపునొప్పి భరించలేక వ్యక్తి పురుగుల మందు తాగి చనిపోయిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడ్వాయి గ్రామంలోని రాకేష్ (22)అనే యువకుడు గత రెండు సంవత్సరాల నుండి కడుపునొప్పితో బాధపడుతుండే వాడని అట్టి బాధ భరించలేక నాలుగో తారీఖు నాడు భార్య రజితకు వీడియో కాల్ చేసి కడుపునొప్పి భరించలేకపోతున్నాను అని పురుగుల మందు తాగుతున్న అని చెప్పాడు. వెంటనే రజిత ఇంటికి వెళ్లగా మందు తాగి నిస్సాహయా స్థితిలో చూసి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా నయం కాకపోవడంతో చికిత్స పొందుతూ నిన్న రాత్రి చనిపోయాడని తెలిపారు. తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి పంచనామ నిర్వహించారు.



## పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

* బి.యస్.ఎఫ్. ఐ విద్యార్థి సంఘం డిమాండ్




**జగదేవపూర్, అక్టోబర్18(ప్రజాజ్యోతి)** ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి శర్దని రాము అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీ యంబర్స్మెంట్ విడుదల చేయాలని ముఖ్యంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫీజు రీ ఎంబెర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారని కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్ జీతాలు ఇవ్వలేక సతమతమవుతున్నారని కళాశాల భవనాల అద్దెలు చెల్లించకపోతున్నారని కళాశాలలు మూసివేసుకునే పరిస్థితి వస్తుందని దాని ద్వారా విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని వెంటనే స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పిఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలి




**జగదేవపూర్, అక్టోబర్18(ప్రజాజ్యోతి)** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, పిఆర్టీయూ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి మద్దతుగా జగదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం గురించి ఫామ్ 19 జగదేవపూర్ మండలంలోని ఉన్నత పాఠశాలలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఉపాధ్యాయునికి అందజేయడం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో నిరంతరము పోరాడుతూ ఎన్నో జీవో లను తీసుకొచ్చి ఉపాధ్యాయుల సంక్షేమం గురించి పాటుపడే అతిపెద్ద ఏకైక సంఘం.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, రఘు రాములు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు, మండల అసోసియేట్ అధ్యక్షులు నగేష్, మండల ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు అనురాధ, కార్యదర్శి రంజిత్ కుమార్, ఉపాధ్యాయ సోదరి సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 21న చలో ఇంద్ర పార్క్

* ఏంబిఎస్సి రాష్ట్ర కార్యదర్శి మఠం నాగయ్య స్వామి పిలుపు



**జహీరాబాద్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన శుక్రవారం నాడు పత్రిక ప్రకటనలో 21-10-2024 నాడు ఉదయం 10-00 నుండి 5-00వరకు ఇంది రపార్క్ లోయర్ ట్యాంక్ బాండ్ లో ఏం బి ఎస్ సి హక్కులపోరాటం తరపున ధర్నా విజయవంతం చేయాలను మోస్ట్ బ్యాక్ వర్డ్ షడ్యూల్డ్ క్లాసేస్ హక్కుల పోరాటసమితి రాష్ట్రకార్యదర్శి మఠపతి నాగయ్య స్వామి పిలుపు నిచ్చారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎస్ సి కులగణన 60 రోజుల్లో ఎస్ సి వర్గీకరణకు రిటైర్డ్ హైకోర్ట్ జర్జి మోమిన్ అక్తర్ సారథ్యం లో నియమించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రేడ్డికి కృతజ్ఞతలు తేలియజేస్తు ఎస్ సి కులగణన 2011 జనభా లేక్కల ప్రకారం కాకుండ తాజ ఎస్ సి కులగణన లేక్కలప్రకారం చేస్తేనే ఎస్ సి న్యాయం జరుతుందని ఎస్ సి లందరికి ఆర్ డి ఓ ద్వారకాకుండ ఏం ఆర్ ఓ ద్వారనే ఎలాంటి షరతులు,లేకుండ ఇబ్బందులు పేట్టకుండ స్థలవిచారణ జరిపి సర్టిఫికేట్లు జారిచేయాలని డిమాండ్ చేస్తు ఇందిరాపార్క్ లో ధర్నా చేస్తున్నామని దినికి అన్నివర్గాల ప్రజలు మద్దత్తు ఇవ్వాలని అధికసంఖ్యలో హజరై ధర్నా విజయవంతం చేయాలని కోరారు.

## నూతన వస్త్రాదరణ వేడుకలో ఆశీర్వదించిన

* టీఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా శాసన సభ నియోజకవర్గ న్యాల్కల్ మండల్ న్యామతాబాద్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుమార్తె నూతన వ్రతాదరణ మహోత్సవంలో పాల్గొన్న టీఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ అక్షంతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నరసింహారెడ్డి నిరంజన్ రెడ్డి మల్ రెడ్డి అమీర్ గౌసుద్దీన్ బిజీ సందీప్ సమీ తదితరులు ఉన్నారు.

## గ్రామ సభలు జరపకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరికాదు



* బీజేపీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్

**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** న్యాల్ కల్ మండల కేంద్రంలోని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరికాదని వాటికి మరొకసారి సవరణ చేయాలని బిజెపి న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ రోజు ఇట్టి విషయంపై బిజెపి నాయకులు న్యాల్ కల్ మండలం ఎంపీడీవో రాజశేఖర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవో ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చెందకుండా ఇష్టానుసారంగా కమిటీలు వేయడం సరికాదని అన్నారు. ఇందిరమ్మ కమిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు. ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా పేర్లను.ఎలా నిర్ధారిస్తారని పంచాయతీ కార్యదర్శుల నడవడిక పై ఆరా తీయాలని గ్రామ సభలు నిర్వహించకుండా పేర్లను ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. గ్రామ సభలు లేకుండా కమిటీలు వేస్తే కచ్చితంగా.అవకతవకలు, కుంభకోణాలు జరిగే పరిస్థితి ఉండక పోలేదన్నారు. గ్రామసభ ద్వారానే ఇట్టి కమిటీలను వెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎంపీడీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాల్ కల్ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వార్ మండలం సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి లక్ష్మరెడ్డి నవీన్ కుమార్ శివరాజ్ సునర్ విష్ణు ఉప్పరి మల్లేశం తదితరులు ఉన్నారు.

# కరువు భత్యం విడుదల చేయాలి

టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్




**మెదక్ (ప్రజాజ్యోతి ):** ఉద్యోగులకు న్యాయంగా రావలసిన ఐదు విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల అన్ని రకాల బిల్లులు వెంటనే చెల్లించాలని, గత ప్రభుత్వంలోని మూడు విడతలు, నూతన ప్రభుత్వ రెండు విడతల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. వీటితోపాటు ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యంతో నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, మెడికల్ సిబ్బంది ఏం పి ఎచ్ ఏ లకు అదనపు ఇంటి అద్దె అలవెన్స్ పునరుద్ధరించాలని, డిజిటల్ క్రాప్ట్ సర్వే నిమిత్తం వ్యవసాయ విస్తరణ అధికారులకు సహాయకులను నియమించాలని, పంచాయతీ కార్యదర్శులు పల్లె ప్రగతి కి వెచ్చించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, టీఎస్ జి ఎల్ ఐ కార్యాలయాన్ని సంగారెడ్డి నుండి మెదక్ పట్టణానికి తరలించాలని తదితర తీర్మానాలు జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. అదేవిధంగా ఈనెల 22 న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ వద్ద భోజన విరామ సమయ ధర్నా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాష, కోశాధికారి ఎం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కే ఫణి రాజ్, ఎండి ఫజలుద్దిన్, కోటి రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, పంపరి శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యురాలు దోమ మరియు, రామాయంపేట, చేగుంట, అల్లాదుర్గ్, నర్సాపూర్ మరియు ఏడుపాయల వనదుర్గ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు అనుముల ప్రభాకర్, అశోక్ రెడ్డి, ధర్మాచందర్, రాకేష్, ప్రశాంత్, విజయ్, జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు జంగం నగేష్ కుమార్, పశుసంవర్ధక శాఖ ఫోరం జిల్లా కార్యదర్శి లింగమూర్తి, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్, నీటిపారుదల శాఖ ఫోరం జిల్లా కార్యదర్శి శ్రీ హర్ష, వైద్య ఆరోగ్యశాఖ ఫోరం జిల్లా కార్యదర్శి మంజుల, సలావుద్దీన్, చంద్రశేఖర్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మా నీ చల్లని దీవెనలు ఉండాలి

* వేలంలో మణిహారం దక్కించుకున్న వెంకట్ గౌడ్ ( గజినీ )



**కొల్చారం (ప్రజాజ్యోతి)** మండల కేంద్రం కొల్చారం లోని శివాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్న మణిహారాన్ని గురువారం రాత్రి జరిగిన వేలంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజిని 10008/- రూపాయలకు దక్కించుకున్నారు. కాగా శుక్రవారం ఉదయం శివాలయంలో దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట్ గౌడ్ ( గజినీ ) కీ అందజేశారు. ఆలయ పూజారి మురళీధర్ పంతులు మంత్రోత్సహరణల మధ్య పూజలు చేసి అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ దిన దినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభాకర్, రాజిరెడ్డి, చెన్నయ్య, పెద్దాపురం అశోక్,చౌరిగారి సంతోష్, అంజయ్య, సిద్దిరాములు తదితరులు ఉన్నారు.




## పి.ఆర్.టి.యు.టిఎస్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**సిర్గాపూర్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో DSC -2024 ద్వారా సిర్గాపూర్ మండలానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సమక్షంలో పి.ఆర్.టి.యు.టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కర్ర నర్సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పి.ఆర్.టి.యు.టిఎస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంజులా దేవి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా బాధ్యులు మల్లేశం, కార్యదర్శులు లక్ష్మణ్, నర్సుగౌండ, నవీన్, మరియు నూతన ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## కృషితో నెరవేరిన 13 గ్రామాల ప్రజల ఆర్.టి.సి బస్సు కళ

* తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ నుండి 13 గ్రామాల మీదుగా మొగడంపల్లీ మండలం ఔరంగనగర్ గ్రామం వరకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కృషితో ఆర్.టి.సి బస్సు వేయించడం జరిగింది. దీంతో 13 గ్రామాల ప్రజలు మాట్లాడుతూ మా గ్రామాలకు బస్సు రావడానికి ఎనలేని సంతోషపకరమైన కలలాగా నెరవేరిందని అన్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఋణపడి ఉంటామని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం తెలిపారు.

## నేడు సిపిఎం సంగారెడ్డి జిల్లా మహాసభల ర్యాలీ

* సభను జయప్రదం చేయండి
* సీపీఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజు పిలుపు



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో సిపిఎం సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జహీరాబాద్ ఈనెల 19, 20 తేదీల్లో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా రేపు 19న జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు పిలుపునిచ్చారు.శుక్రవారం మహాసభలు జరిగే శెట్కార్ ఫంక్షన్ హాల్, పట్టంలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభలను ప్రజలు కార్మికులు ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ ప్రణాళికను నిర్మించడం జరుగు తుందని, గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ఉద్య మాలను సమీక్షించి భవిష్యత్తు ఆందోళన పోరాటాలు ఉద్యమాలను రూపకల్పన చేయటం జరుగుతుందని, ఈ మహాసభ లలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటున్నా రని, రెండు రోజులపాటు జరిగే ఈ మహా సభలను జహీరాబాద్ ఏరియా ప్రజానీకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదానికి జహీరాబాద్ సిపిఎం కార్యకర్తలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి రాంచందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, నరేష్, మసి, రాజు, సూరి తదితరులున్నారు.

## మండల నూతన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ కార్యవర్గ సంఘం ఎన్నిక

**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బేగరి శివ చందర్ యుపిఎస్ సిద్దాపూర్ మండల అధ్యక్షులుగా పాండు ఎంపీపీఎస్ మాచునూర్ ప్రధాన కార్యదర్శిగా ధర్మ రాథోడ్ యూపీఎస్ కృష్ణపూర్ కోశాధికారి నారాయణ ఎంపీపీఎస్ చీలపల్లి తాండ, మహిళ కార్యదర్శి కృష్ణవేణి జడ్.పి.హెచ్. ఎస్ బర్దిపూర్.ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, నాయకులు కుర్రి చంద్రశేఖర్, బిట్టు వసంత్ కుమార్ లు పాల్గొన్నారు.

# సమీకృత బోధన

* ఉమ్మడి జిల్లాకు మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
* అంతర్జాతీయ స్థాయిలో బోధన
* పేద పిల్లలకు వరం
* మొదటి విడత లోనే మంజూరు
* సంగారెడ్డి జిల్లాకు రెండు



**నారాయణఖేడ్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ స్థాయి నాణ్యతతోకూడిన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తు ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ (సమీకృత) గురుకులాలు ఉమ్మడి జిల్లాకు మూడు మంజూరు అయ్యాయి. మొదటి విడతగా విద్యాశాఖ మంత్రి దామోదర రాజనర్సిహ్మా నియోజకవర్గమైన అందోల్తోపాటు నారాయణఖేడ్కు, సిద్దిపేట జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గమైన హుస్నాబాద్లకు కలిపి మూడు గురుకులాలను ప్రభుత్వం మజూరీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కులాల ప్రాతిపదికన గురుకులాలు కాకుండా అన్ని వర్గాల వారీని కలుపుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకొన్న విద్యను పేద విద్యార్థులకు తారతమ్యం లేకుండా అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ గురుకులాలను ఏర్పాటు చేస్తుంది. విశాలమైన 25 ఎకరాల స్థలంలో వీటి నిర్మాణం సాగనుంది. 4వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు వీటిల్లో విద్యాబోధన ఉంటుంది. బ్లాక్ బోర్డులు కాకుండా డిజిటల్ స్మార్ట్ బోర్డులను ఏర్పాటు చేసి వాటి ఆధారంగా పాఠ్యాంశాల బోధన జరగనుంది. ఇందులోనే కంప్యూటర్ విద్యాబోధన చేపడతారు. వాసర్ సమీపంలో మంత్రి దామోదర రాజనర్సింహ గురుకులానికి శంఖుస్థాపన చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి గురుకులం తరగతులు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వం పేర్కొంటుంది.

పేద పిల్లలకు నాణ్యమైన బోధన

పేద విద్యార్థులు సైతం ఉన్నతస్థాయి ప్రమాణాలతో కూడుకొని నాణ్యమైన విద్యను పొందేందుకు గాను ఈ గురుకులాల ఏర్పాటు చేపడుతున్నారు. ప్రతిభావంతమైన పిల్లలు ప్రోత్సహం లేక.. డబ్బులు వెచ్చించి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఉన్న పాఠశాలల్లో చదువుకొనే స్థోమతలేక వెనుబడిపోతున్నారు. తత్ఫలితంగా ఎంతో ఉన్నతంగా వృద్ధి చెందాల్సిన వారి మేధస్సు దేశానికి ఉపయోగపడకుండా పోతుంది. దీని నివారణకు గాను ప్రతిభావంతమైన పేద పిల్లలు కూడా ఇంటర్నేషనల్ స్టాండర్స్ విద్యను గరించి ప్రపంచ స్థాయిలో వారి ప్రతిభను ప్రదర్శించుకొనే అవకాశాలు ఈ గురుకులాల ద్వారా లభించనుంది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ కోర్సులకు అత్యంత ప్రాధ్యాత ఇవ్వనున్నారు. వైద్య కళాశాలల్లో ప్రవేశాలకోసం నీట్, ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు జేఈఈ కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

### సకల సౌకర్యాలు..

25 ఎకరాల విశాలమైన చక్కటి వాతావరణం గల ప్రాంతంలో ఒకే క్యాంపస్గా గురుకులం నిర్మాణం జరగనుంది. ఒక్కో గురుకులంలో 2,560మంది విద్యార్థులు, వసతితో కూడుకొని 120మంది అద్యాపకులు, విశాలమైన తరగతి గదులు, డిజిటల్ బోర్డులతో తరగతి గది, కంప్యూటర్ ల్యాబ్లు, యాంప్ థియేటర్ తదితర అధునాత సదుపాయాలు ఉంటాయి. 900మంది విద్యార్థులు ఒకేసారి కూర్చొని భోజనం చేసేలా భారీ డైనింగ్ హాల్, ఒక్కో గదిలో 10 మంది విద్యార్థులు ఉండేలా బెడ్స్, గదికి రెండు చొప్పున బాత్రూంల నిర్మాలణం చేపట్టనున్నారు. బాల, బాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి నివాస సౌకర్యాలు సైతం ఏర్పాటు చేస్తారు. కుల, మతాల బేధం లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ, ఓసీ ఇలా అన్ని వర్గాలవారు కలిసి సోదర భావంతో విద్యను గరించనున్నారు. ఆటలకు విశాలమైన ఇండోర్, ఔట్డోర్ గ్రౌండ్, క్రికెట్, ఫుల్బాల్, బాస్కెట్బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు, ఔట్డోర్ జిమ్, విద్య, సాంస్కృతి కార్యక్రమాలకు ఆడిటోరియం నిర్మిస్తారు.

### పేద పిల్లలకూ ఉన్నత విద్య అందాలి

పేద విద్యార్థులు సైతం ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఇంటిగ్రేటెడ్ గురుకులం దోహదం కానుంది. ఖేడ్కు గురుకులం మొదటి విడతలో మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా, డిప్యూటీ సీఎం బట్టి విక్రమాక్క, సీఎం రేవంత్రెడ్డిల సహకారంతో మంజూరు అయ్యింది. వారికి రుణపడి ఉంటాను.

– డాక్టర్ సంజీవరెడ్డి, ఎమ్మెల్యే, నారాయణఖేడ్

# నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసిన సిసిఐ బ్రాంచ్ మేనేజర్

- సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు పత్తిని అమ్ముకోవాలి
- దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు
- సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే

జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో సీసీఐ కి నోటిఫైడ్ చేసి కేటాయించన జిన్నింగ్ మిల్లులను శుక్రవారం వరంగల్ సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే, జమ్మికుంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ కలిసి జిన్నింగ్ మిల్లులను సందర్శించారు..ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లుల యందు వెబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్





ఈక్వప్ మెంట్, ఇన్సూరెన్స్, అన్నీ సక్రమంగా ఉన్నాయా అని తనిఖీ చేసి సంబంధిత మిల్లులలో మార్కెటింగ్ శాఖ వారిచే సాఫ్ట్ వెర్ ఇన్స్టాలేషన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే ఏడు జిన్నింగ్ మిల్లులు నోటిఫైడ్ చేశారా అని పర్శీలించారు..ఈ సందర్భంగా సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండ బెట్టి, శుభ్రపరిచి తేమ శాతం 8% నుండి 12% వచ్చే విధంగా ఉండాలి అని సూచించారు...సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుక వచ్చే రైతులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ తో అనుసంధానం చేసిన బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ తో అనుసంధానం ఉన్న సెల్ ని ఓటీపీ కోసం తప్పకుండ తీసుకొని రావాలని కోరారు..అతి త్వరలో సీసీఐ సెంటర్ కొనుగోలు కేంద్రాలని ప్రారంభిస్తామని తెలిపారు.. వారి వెంట మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత,పట్టుదల పెంపొందుతాయి...

**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ**


సుల్తానాబాద్,అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి):
క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత,పట్టుదల పెంపొందుతాయని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని




ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 68 వ పాఠశాలల పెద్దపల్లి జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల వాలీబాల్ క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే చదువులో ఏకాగ్రత పట్టుదల పెంపొందుతాయని, పెద్దపల్లి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో డి ప్రియదర్శిని, కే లాస్య, ఖుషి,14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏ అద్వైత్, ఎం అక్షిత్, సుశాంత్, 17 సంవత్సరాల విభాగంలో నిఖిల్, లిఖిత మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని, క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం దృఢంగా ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ పాల్గొన్నారు.

# దళితబందుపై స్పష్టత ఇవ్వాలి

జమ్మికుంట, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి
శుక్రవారం హైదరాబాద్ లోని ప్రజా దర్బార్ ప్రజాపాలన కార్యక్రమానికి రెండవ విడత





దళితబందు నిధులు మంజూరు చేయాలనీ దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 300 మంది బాధితులు ప్రజాధర్బార్ లో దరఖాస్తు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 23న జరగబోయే కాబినెట్ సమావేశంలో దళితబందు పై స్పష్టమైన ప్రకటన చేయాలనీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. గత 10 నెలలుగా అనేక కార్యక్రమాలు చేసిన కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. గత నెల 16న ఖమ్మం జిల్లా చింతకానిలో దళితబందు మంజూరు చేసిన ఉప-ముఖ్యమంత్రి మరీ.. హుజురాబాద్ నియోజకవర్గం వాళ్లకు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దళితబందు రెండవ విడత నిధులు ఎప్పుడు మంజూరు చేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులను ఏకం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి రాష్ట సభ్యులు కొగిలా మహేష్ పిచ్చయ్య హుజురాబాద్ సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, ఇనుగాల బిక్షపతి, అకినాపెల్లి ఆకాష్, మహంకాళి రమేష్, సరిగొమ్ముల విజయ్, ఎల్కపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఆసుపత్రి లో దారుణం... బాత్రూంలో పసికందు మృత దేహం

రోజుకో ఘటన చోటు చేసుకుంటున్న వైనం

ఓ తల్లి కర్కశంగా ప్రవర్తించింది

ఆడపిల్ల అని అబార్షన్ చేసి పడేశారా ?

ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా ?

పసికందు కు హాస్పటల్ కు సంబంధం లేదు... సూపరింటెండెంట్

రంగంలోకి దిగిన పోలీసులు..

హుజురాబాద్, అక్టోబర్18( ప్రజాజ్యోతి):
రోజు రోజుకు సమాజంలో మానవత్వం మంటకలుస్తుంది. నవమాసాలు మోసిన ఓ కర్కశ తల్లి ఆడ శిశువని తెలిసి అబార్షన్



చేసుకొని బాత్రూం లో పడేసిందా..? లేక తల్లి కి తెలియకుండా బంధువుల అబార్షన్ చేసి పడేసారా అంతుచిక్కని ప్రశ్న గా మారింది...హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో మొన్న గర్భిణీల ప్రసవ వేదన విషయం మరవకముందే.. మళ్లీ గురువారం రాత్రి ఓ ఘోరం వెలుగులోకి వచ్చింది....వివరాల్లోకి వెళితే హుజురాబాద్ పట్టణంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డులోని



బాత్రూంలో మృత శిశు లభ్యం కావడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతశిశువుకు బోడ్డు తాడు కూడా కట్ చేయకుండా పడేశారు. ఆస్పత్రిలోనే డెలివరీ అయిన మహిళ బాత్రూంలో వేశారా..? లేదా బయట వ్యక్తులు ఎవరైనా మృత శిశువును తీసుకొచ్చి బాత్రూంలో వేశారా..? అనేది తెలియాల్సి ఉంది... ఈ విషయం తెలియగానే దీనిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన స్థలానికి పోలీసులు



చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి సిసి ఫుటేజీల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు...ఈ విషయమై సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డిని వివరణ కోరగా మృత శిశువుకు ఎనిమిది నెలల వయసు ఉంటుందని అన్నారు. తమ ఆస్పత్రిలో డెలివరీ అయిన ప్రతి మహిళ, శిశువుల రికార్డు ఉంటుందని, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిని బద్నాం చేసేందుకు బయట వ్యక్తులే మృత శిశువును తీసుకొచ్చి ఎమర్జెన్సీ వార్డులోని బాత్రూంలో వేసిఉంటారని తెలిపారు... ఏది ఏమైనప్పటికి ప్రతిదీ కూడా ఆస్పత్రిలోని సీసీ కెమెరాలల్లో కనిపిస్తుందని, సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు సమగ్ర విచారణ జరిపితే వెంటనే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు చర్చిస్తున్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

ఏబీవీపీ జమ్మికుంట నాగర సంయుక్త కార్యదర్శి దాసారపు రాజేష్

జమ్మికుంట, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి
ఏబీవీపీ జమ్మికుంట నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగర సంయుక్త కార్యదర్శి దాసారపు రాజేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్,



స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా సుమారు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు. విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు. ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుందన్నారు. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జమ్మికుంట నగర ఉపాధ్యక్షులు సిద్ధార్థ,ఏబీవీపీ నాయకులు రాజేష్, సంతోష్, నాగరాజు, శ్రీనివాస్, తిరుపతి, అనిల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

ఏబీవిపి హుజురాబాద్ శాఖ విద్యార్థి నాయకుల డిమాండ్

హుజురాబాద్, అక్టోబర్18( ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ జూనియర్,డిగ్రీ,పీజీ కళాశాలలకు రావాల్సిన 3సంవత్సరాల పెండింగ్ స్కాలర్షిప్ లు,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏబీవిపి హుజురాబాద్ శాఖ విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా నగర హాస్టల్స్ కన్వీనర్ పెరుగు అభిలాష్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా గ్రామీణ పేద విద్యార్థులకు నష్టం జరుగుతుందని,సర్టిఫికెట్లు తీసుకునే క్రమంలో విద్యార్థుల ను ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారుతుందని మండిపడ్డారు...పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు...కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని వారు ప్రభుత్వనికి మోర పెట్టుకుంటున్నా ఫలితం లేదు...యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులేనని అన్నారు..ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో




ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి బొంతల సిద్దు, పుట్టపాక అజయ్, మంతెన జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):
ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 9,10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులనివారణ పై పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎం సత్య,పి హెచ్ ఎన్ బాలసౌరీలు,పద్మపాణి సొసైటీ లింక్ వర్కర్ భోగం రాజు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు?, మరి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు తెలపడం జరిగిందని తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలని తెలిపారు. క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి తెలుపడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,ఏఎన్ఎం సత్య,పి హెచ్ ఎన్ బాలసౌరీలు,అంగన్వాడి పాఠశాల టీచర్ బీనవేని రాజమని,ఆశ కార్యకర్త ఉమ్మగోని రజిత,పాఠశాల టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు..



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వీణవంక అక్టోబర్ 18: (ప్రజాజ్యోతి)
వీణవంక మండలం, మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కర్రె దేవరాజు %దీ=వా% మాజీ గ్రామ శాఖఅధ్యక్షులు,యాదవ సంఘం మాజీ అధ్యక్షులు అనారోగ్యంతో మృతి చెందిన జరిగింది. విషయం తెలుసుకున్న



మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి దేవరాజు భౌతిక కాయాన్ని సందర్శించి,నివాళులు అర్పించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 10000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు.
మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.
అంత్యక్రియలు పూర్తయ్యే వరకు దగ్గరుండి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గోనెల పెద్దులు,గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి,కోశాధికారి పూదరి రమేష్,దూలం నరేష్ ,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా,%వీణ% షాబొద్దీన్ , తదితరులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై ప్రయివేటు ఆసుపత్రుల పై అనుమానం కలుగుతోంది

ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్

హుజురాబాద్, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి
హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో గురువారం జరిగిన ఘటనలో ఎనిమిది నెలల పసి పిండం ఎమర్జెన్సీ వార్డులోని బాత్రూమ్ లో ఎనిమిది నెలల మృత అడ శిశువును వదిలేసి వెల్లడం వెనకాల ప్రయివేటు ఆసుపత్రుల ప్రమేయం ఉన్నట్లు గా శుక్రవారం ఒక ప్రకటనలో ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్యూటీలో ఉన్న డాక్టర్లకు తెలియకుండా అదేవిధంగా అసుపత్రిలో ఎలాంటి ఒపి నమోదు చేసుకోకుండా సిసి కెమెరాల నిఘాలో కూడా ఇంతటి ఘటన జరిగిందంటే ఇది తప్పకుండా



ఏదో రాజకీయ కుట్రనా.? లేదా ప్రయివేటు అసుపత్రులు డబ్బులు దండుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రి పై బురద జల్లే కుట్రనా..? అనేది తేలియకుండా ఉందని అన్నారు. మొన్న గర్భిణీ స్త్రీల ప్రసవ వేధన మరవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అనేది అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లు అందరూ కూడా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంటలో ప్రయివేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నవారేకావడం గమనార్హం. తక్షణమే సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు ఏరియా అసుపత్రిలో హుజురాబాద్, జమ్మికుంటలోని స్త్రీల వైద్య నిపుణుల అసుపత్రిలో సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చుట్టుపక్కల వంద ఊర్ల ప్రజలకు ప్రభుత్వ అసుపత్రిపై నమ్మకం పోకుండా చూడాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగించుకోవాలి

- **ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి**
- **జమ్మికుంట లో ఇందిరా మహిళా క్యాంటీన్ ప్రారంభం**
- **మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి**

జమ్మికుంట, అక్టోబర్18( ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలు ఆర్థికంగా ఎదగాలని తమ కుటుంబాలని బలోపేతం చేసుకోవాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి కొరారు.. జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో మహిళ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన స్టార్ ఫుడ్ ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ శుక్రవారం



వారు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశని స్వప్న - కోటితో కలిసి ప్రారంభోత్సవం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దీని ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి సొంత గా ఉపాధి పొందవచ్చని సొంతంగా వ్యాపారం చెయ్యవచ్చు అని అన్నారు.. నైపుణ్యం ఉన్నా.. ఆర్థిక పరిస్థితులు సహకరించక ఇంటికే పరిమితమైన గ్రామీణ ప్రాంత మహిళలకు అవకాశాలు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపటిందన్నారు.....మహిళల స్వయం ఉపాధికి బాటలు వేయడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు 12 రకాల యూనిట్స్ ఇస్తుందన్నారు....ఇందులో పాడి పశువులు, మీ %-% సేవా కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్, కుటీర పరిశ్రమలు, ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు, మిల్క్ పార్లర్లు, అమ్మ క్యాంటీన్లు, క్యాటరింగ్, బ్యూటీషియన్, ప్రింటింగ్, సౌండ్ సిస్టమ్, డెకరేషన్, టెంట్ హౌస్ల నిర్వహణ వంటి యూనిట్లు ఉన్నాయని అన్నారు..వ్యక్తిగతంగా మహిళలు ముందుకొస్తే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంకు రుణం 2.5 లక్షల నుండి 3.5 లక్షలు అందిస్తారని, గ్రూప్‌ల వారీగా మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు 20లక్షలు అందిస్తారని అన్నారు.. జమ్మికుంటలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా అందరికీ నాణ్యమైన భోజనం అందిస్తూ సేవలందించాలని కోరారు..
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న -కోటి తెలిపారు..స్టార్ ఫుడ్ ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న - కోటి మాట్లాడుతూ జమ్మికుంటలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుతో మహిళలకు స్వయం సమృద్ధి లభిస్తుందని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మహిళలను కోటీశ్వరుని చేయాలని అటువంటి దృకృథంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు..మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. పథకం మహిళలు ఉపాధిని పొందుతూ ఇతరులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్పి విజయ, శివశక్తి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు..

## విద్యా శాఖలో చలనం... మొదలైన ప్రక్షాళన

- చరవాణి వాడే ఉపాధ్యాయుల్లో గుబులు
- ఇక వ్యాపార లావాదేవీలకు చెల్లు
- తరగతి గదిలో చరవాణి వాడకుండా కార్యాచరణ మొదలుపెట్టిన విద్యాశాఖ

చంద్రుగొండ, అక్టోబర్ 18, (జిల్లా ఎడ్యుకేషనల్ )ప్రజా జ్యోతి: జిల్లా విద్యాశాఖ నుంచి పాఠశాలలకు మొబైల్ ఫోన్లు తరగతి గదిలో వాడకుండా కార్యాచరణకు ఉపక్రమించారు. గత సెప్టెంబర్ 11న జిల్లా విద్యాశాఖ అధికారి ఎం నరసింహ చారి తరగతి గదిలో ఫోన్లు వాడకుండా సర్క్యులర్ జారీ చేసిన పిమ్మట కొద్దిరోజులపాటు ఆదేశాలు పాటించిన కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తిరిగి తమ వ్యాపార కార్యకలాపాల కోసం మొబైల్ ఫోన్ లను తరగతి గదిలో వాడుతున్న విషయాన్ని ప్రజా జ్యోతి ద్వారా జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకురావడంతో మరోమారు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంబంధిత మండల విద్యా వనరుల శాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి నుండి మొబైల్ ఫోన్ వాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వెలువడినట్లు విశ్వసనీయ సమాచారం. అదేవిధంగా పాఠశాలలో బోధనపై దృష్టి పెట్టకుండా వ్యాపారాల పై దృష్టి పెట్టె వారి ఆటలు కట్టించే విధంగా సంబంధిత జిల్లా విద్యా శాఖ నుండి పాఠశాల బోధన జరిగే సమయంలో ఇప్పటికే రియల్ ఎస్టేట్, చిట్స్ తదితర వ్యాపారాలు చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరించి వారి మొబైల్ ఫోన్లకు కాల్ చేసి పనితీరును అంచనా వేసి చర్యలు చేపట్టేందుకు విద్యాశాఖ సిద్ధమైనట్లుగా సమాచారం. అవసరమైతే ఫోన్లు వాడే వారి వాట్సాప్, ఇంస్టాగ్రామ్ లను కూడా పరిశీలించే అవకాశం ఉంది .సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పై సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై బాధ్యత పెట్టినట్లుగా తెలుస్తుంది. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి ఎం నరసింహ చారి ఆకస్మిక తనిఖీలు చేపట్టితే విద్యా వ్యవస్థలో ప్రక్షాళన ప్రారంభమై ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెడతారు అని విద్యార్థుల తల్లిదండ్రులు తమ మనోభావాలు వెల్లడి చేస్తున్నారు.

## రామాలయం అభివృద్ధి జరగాలి...అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం జరగవద్దు

భద్రాచలం, అక్టోబర్ 18 ప్రజాజ్యోతి : గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం రామాలయం అభివృద్ధి జరిగితే భద్రాచలం వాస్తవులుగా బిఆర్ఎస్ పార్టీగా స్వాగతిస్తామని, కానీ




అభివృద్ధి పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ బొమ్మలు అమ్ముకుంటూ బొమ్మల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు చిరు వ్యాపారులకు అన్యాయం జరగకుండా ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు. అభివృద్ధి వల్ల నష్టపోతున్న చిరు వ్యాపారం లెక్క తీసుకొని వారికి ప్రత్యేకంగా ఒక కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా నష్టపోతున్నటువంటి నివాస ప్రజలకు నష్టపరిహారం పాటు వారు కోరుకున్న దగ్గర ఇంటి స్థలం కేటాయించాలని కోరారు.. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యలపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రాహుల్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడతా రమేష్ గుంజా ఏడుకొండలు, బత్తుల నరసింహులు, నోముల రామిరెడ్డి, గోసుల శ్రీనివాస్, అయినాల రామకృష్ణ. యువరాజ్ బాబు. లక్ష్మణ్ రెడ్డి, బాడిస నాగరాజు తెల్లం రాణి, పూజల లక్ష్మి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు అర్థ శతాబ్ది ఉత్సవాలు

**సులనగర్ జెడ్పి హైస్కూల్లో పోస్టర్ ఆవిష్కరణ**

**అక్టోబర్ 21వ తేదీలో ఖమ్మంలోనిది రికార్డు హైస్కూల్లో పిడిఎస్యు అధ్యక్ష శతాబ్ది వారోత్సవాల సభను చేశారం చేయండి**

టేకులపల్లి,అక్టోబర్18,ప్రజాజ్యోతి : అక్టోబర్ 21న ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్లో మరియు అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో



పిడిఎస్యు అర్ధ శతాబ్దోత్సవాల సందర్భంగా సభను పిడిఎస్యు ప్రస్తుత, పూర్వ విద్యార్థులు మేధావులు విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ కోరారు.శుక్రవారం టేకులపల్లి మండలంలోని సూలనగర్ జడ్ పి హైస్కూల్ నందు పిడిఎస్యు అర్ధ శతాబ్దోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్సల్స్ బరి ,శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972 లో ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పిడిఎస్ పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో పిడిఎస్యు అరంభించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న సందర్భంగా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అక్టోబర్ 21 ఖమ్మంలో, 24 న హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం కేంద్రంలో అర్ధ శతాబ్దోత్సవ సభలను జరుపుతున్నామని ఈ సభలను ప్రజాస్వామికవాదులు పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## మనసు ఉండాలి..

గుండాల. 18. ప్రజా జ్యోతి. నొప్పులతో బాధపడుతూ తిరుగుతున్న వారిని చూసి చలించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో గొప్పతనమని మాజీ ఎంపీపీ ముత్తి సత్యం గుండాల ఎస్ఐ రాజ మౌళి అన్నారు శుక్రవారం నాడు గుండాల మండల కేంద్రంలో మానాల వెంకన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ వారి ఏర్పాటుచేసిన ఆయుర్వేద మందుల పంపిణీ కార్యక్రమంలో గ్రీన్ఫీల్డ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు జ్వరం వచ్చి పోయిన రెండు నెలలైనా నొప్పులు పోకపోవడం ఇబ్బందిగా ఉన్న చాలామందికి ఈ మందులు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు సుమారు 750 మంది రోగులకు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తయ్య వాసవి క్లబ్ నాయకులు నాగరాజు రాంబాబు శ్రావణ్ సతీష్ శ్రీశైలం ఉపేందర్ వీరన్న మానాల వీరన్న మానాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు




# నూతన ఓసి అనుమతులు!

## ఇల్లందుకు పూర్వవైభవం!

- -12 ఏళ్ల వరకు డోకా లేని ఇల్లందు!
- -25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి!
- -సుమరుగా వందల మందికి ఉపాధి!
- -బ్లాస్టింగ్ జోన్ లో రిప్పర్ టెక్నాలజీ తో బ్లాస్టింగ్
- -నూతన ఓసిలో వెలువడనున్న జి-12, జి 14 బొగ్గు!
- -2025 ఏప్రిల్ లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం!



సింగరేణికి మొదట బీజం పడింది ఇల్లందులోనే.. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందుకు పూర్వ వైభవం రానున్నది. 21 ఇంక్లైన్, జెకె ఓసి లను కలుపుతూ యాజమాన్యం, స్థానిక అధికారులు నూతన ఓసి కోసం ఎంతో కాలంగా కృషి ఫలితంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణం మార్పు శాఖ సూత్రప్రాయంగా అనుమతులు ఇవ్వడం జరిగింది. బ్రిటిష్ పాలనలో దేశ వ్యాప్తంగా జరిగిన సర్వేలో తొలిసారిగా బొగ్గు నిక్షేపాలను 1986లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియమ్ కింగ్ కనుగొన్నాడు. హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి బొగ్గు తవ్వకాలను ప్రారంభించారు. 1921లో వ్యాపార పెరుగుదల కోసం మద్రాసులో కంపెనీ కార్యాలయాన్ని స్థాపించారు. అప్పటివరకు దక్కన్ కంపెనీగా ఉన్న పేరును సింగరేణి కంపెనీ లిమిటెడ్ గా మార్చి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో సర్వే నిర్వహించి బొగ్గు నిక్షేపాలను కనుగొన్నారు.



### ఇల్లందు ఏరియాకు మరింత భవిష్యత్తు

**జాన్ ఆనంద్, జనరల్ మేనేజర్, ఇల్లందు ఏరియా**



21 ఇంక్లైన్, జెకె 5 ఓసిని కలుపుతూ త్వరలో ప్రారంభం కానున్న నూతన ఓసి వల్ల ఇల్లందు ఏరియాకు మరింత భవిష్యత్తు ఉంటుంది. సుమారుగా 12 ఏళ్ల వరకు ఎలాంటి డోకా ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సి అండ్ యండి బలరాం నిరంతర కృషి వల్లనే ఈ నూతన ఓసికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ నుంచి సూత్రప్రాయంగా అనుమతి రావడం జరిగింది. 524 హెక్టార్లలో నూతన ఓసి ప్రారంభం కానుంది. 25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రావడం జరుగుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వందల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది. ఈసీ అనుమతుల కోసం దరఖాస్తు చేయడం జరిగింది. నవంబర్ నెలలో ఈసీ అనుమతులు వచ్చే అవకాశం ఉంది. నూతన ఓసి ప్రాజెక్టు కోసం ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘ నేతలు, కార్మికులు, ప్రజల సంపూర్ణ సహకారం ఎంతో ఉంది. నూతన ఓసి లో జి -12, జి -14 గ్రేట్ బొగ్గు ఉత్పత్తి కానుంది.

ఇల్లందు, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి: ఇల్లందు ఏరియాలో బ్రిటిష్ వారి 8 భూగర్భ గనులతో పాటు 29 డిప్, పొలంపల్లి, 21 ఇంక్లైన్, 24, 20 పిట్, 23 గనులతో పాటు జెకె 1, 2, 3, 4, 5, మడెంపల్లి ఓసి, కోయగూడెం ఓసి 1,2 లను ప్రారంభించడం జరిగింది. కాగా కోయగూడెం ఓసి 3 సైతం త్వరలోనే ప్రారంభం కానుంది. దక్షిణ భారతదేశంలోనే రెండవ పెద్ద పరిశ్రమగా లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న సింగరేణిలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రత్యేకంగా, పరోక్షంగా ఆధారపడి జీవనం గడిపేవారు లక్షలాది మంది ఉన్నారు. సంస్థలో లక్ష 17వేల మంది ఉన్న కార్మికులు నేడు దాదాపు 40వేలకు పైగా తగ్గిపోయారు. గోదావరి పరివాహక ప్రాంతంలో సుమారు 8775 మిలియన్ టన్నుల బొగ్గు దాదాపు 1100 మీటర్ల నుండి 1600 మీటర్ల లోతున ఉన్నట్లు కేంద్ర జియోలాజికల్ సర్వే తేటతెల్లం చేసింది. కానీ ఓసీలలో కేవలం 100 నుండి 120 మీటర్ల లోతు వరకే బొగ్గును వెలికితీసే అవకాశం ఉంటుంది. అంటే 1600 మీటర్ల లోతున ఉన్న బొగ్గులో కేవలం 10 శాతమే తీస్తుండగా మిగిలిన 90 శాతం బొగ్గు భూమిలోనే మిగిలిపోనుంది. 8775 మిలియన్ టన్నుల బొగ్గులో 134 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఇప్పటివరకు దాదాపు 1200 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే తీయడం గమనార్హం. కాగా ఇల్లందు ఏరియాలో నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ వల్ల 12 ఏళ్ల వరకు ఎలాంటి డోకా లేదనేది వాస్తవం. నూతన ఓసిలో 25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు వార్షిక సంవత్సరానికి 2 మిలియన్ టన్నుల బొగ్గు తీయడం జరుగుతుంది. దింతో నూతన ఓసి 524 హెక్టార్లలో 151. 85 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం కానుంది. ఈ క్రమంలో సుమారుగా 400 మందికి ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. సింగరేణి కార్మికులు సైతం సుమారుగా 150 మంది విధులు నిర్వహించనున్నారు. ఈసి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వచ్చే నెలలో అనుమతి రానున్నట్లు తెలుస్తుంది. 2024-25 వార్షిక సంవత్సరంలో నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి కానున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ నూతన ఓసిలో జి-12, జి- 14 గ్రేడ్ బొగ్గు లభ్యమయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. బ్లాస్టింగ్ జోన్ లో రిప్పర్ టెక్నాలజీతో బ్లాస్టింగ్, నాన్ బ్లాస్టింగ్ జోన్ లో పాత పద్దతిలోనే బ్లాస్టింగ్ చేయనున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ, సింగరేణి యాజమాన్యం, స్థానిక అధికారులు, కార్మిక సంఘ నేతలు, కార్మికులు, పరిసర ప్రాంతాల ప్రజల కృషి, పట్టుదల, ఐక్యత వల్లనే నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ కోసం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ సూత్రప్రాయంగా అనుమతులు రావడం మాత్రం వాస్తవం. అంతేకాకుండా ప్రస్తుత జియం జాన్ ఆనంద్ కృషి ఎంతో ఉందని, సింగరేణి పునుమరుగు కావద్దనే లక్ష్యంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు, స్థానిక అధికారుల ద్వారా పూర్తి స్థాయిలో అన్ని రకాల నివేదికలను పంపడం జరిగింది. ఇక మరో 12 ఏళ్ల వరకు ఇల్లందు మనుగడకు ఎలాంటి డోకా లేదని, ఇల్లందు ఏరియాకు పూర్వ వైభవం వస్తదని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన బాలబాలికలు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన పిల్లల పాఠశాలల అభివృద్ధికి ప్రోత్సాహకాలు
- భద్రాచలం ఐటీడీఏ పీవో వెల్లడి
- జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన పిఓ

పాల్వంచ, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి : గిరిజన బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్



పిలుపునిచ్చారు. పాల్వంచ కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ జోనల్ స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకరంగా పాఠశాలల అభివృద్ధికి రూ.50 వేలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యతోపాటు, క్రీడల్లో కూడా పాల్గొంటుంటే మానసిక పరిపూర్ణత సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. బాల బాలికలు ప్రతిరోజు ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి అందులో నైపుణ్యత పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలకు క్రీడా పరికరాలు పంపిస్తామని వెల్లడించారు. గిరిజన విద్యాసంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం ఇకనుంచి వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపించాలని సూచించారు. తద్వారా మన ప్రాంతానికి చక్కని పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక మేనుతో పాటు క్రీడలకు సంబంధించిన ప్రతి వస్తువు సరఫరా చేస్తామని విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా వారికి నచ్చిన క్రీడలలో పాల్గొని అంతర్జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది మెడల్స్ సాధించి మన జిల్లాకు, ఐటిడిఏకి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ జ్యోతి వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా బంధనాన్ని స్వీకరించి, క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆర్చరీ, వాలీబాల్ పోటీలను పిఓ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, రాధమ్మ, చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, పిడీలు పీఈటిలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నిఘా నేత్రాల, బస్సు సెల్టర్ను ప్రారంభించిన - ఎస్పీ

టేకులపల్లి, అక్టోబర్18,ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ ను సందర్శనకు విచ్చేసిన ఎస్పీ రోహిత్ రాజ్ కి ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభానులకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.ఎస్పీ రోహిత్ రాజ్ కు టేకులపల్లి పోలీస్





స్టేషన్ లో సిబ్బంది గౌరవ వందనం చేశారు . అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ లో ఉన్న లాకప్ రూమ్, సందర్శకుల విశ్రాంతి ప్రదేశము,సిబ్బంది బైక్ స్టాండ్ ను, పోలీస్ వాహనాల పార్కింగ్ ప్రదేశమును పరిశీలించడంతోపాటు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే పోలీస్ స్టేషన్ వద్ద బస్ షెల్టర్ ను ఓపెనింగ్ చేశారు. అనంతరం బోడు క్రాస్ రోడ్ సెంటర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నందు నిఘా నేత్రాలను ప్రారంభించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు గ్రామాలు పల్లెలు పచ్చగా ఉంటే ప్రజల ఆరోగ్యాలు మంచిగా ఉంటాయని అంటూ మొక్కలు నాటి ఎస్పి పర్యావరణాన్ని అందరం కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను,సీఐ తాటిపాముల సురేష్,ఎస్సై పోగుల సురేష్,బోడుఎస్సై పి.శ్రీకాంత్,ఆళ్లపల్లి ఎస్సై రితీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

### తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

జమ్మికుంట, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి: గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు సంబంధించిన అనేక రకాల సమస్యలను తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం వచ్చినట్లయితే ఆ సమస్యల పరిష్కారం కొరకు మా వంతు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం



ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన 5 డిఎ లో కొత్త పిఆర్సి అన్ని ప్రైవేటు హాస్పటల్లో ట్రీట్మెంట్ పొందడానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు అన్ని రకాల వైద్యం పొందడానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డును మంజూరు చేసి దాని ద్వారా అన్ని ప్రైవేట్ హాస్పిటల్లో అన్ని రకాల వైద్యం పొందడానికి అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారిలకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరుతూ జిపిఎఫ్ సలండర్ లీవ్, మెడికల్ బిల్స్, పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులన్నిటిని వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోరామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో కొనసాగించాలని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్ల కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశామన్నారు.

## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

మొదటిపేజీ తరువాయి..

జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.



తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత

మొదటిపేజీ తరువాయి..

స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నీటిని త్రాగదగిన స్థాయికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాధిత మహిళలకు రూ.



2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అందులో రూ. 1.40 లక్షలు సబ్సిడీగా ఉంటాయని, మిగిలిన రూ. 60 వేల రూపాయలు మూడు సంవత్సరాల్లో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనుకోకుండా వరదలు వచ్చినప్పుడు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశం, అలాగే రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా అందించామని చెప్పారు. మూసీ రివర్ పరిరక్షణలో జిహెచ్ఎంసి అర్బన్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేశారని మంత్రి సీతక్క ప్రశంసించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కృషి మేరకు బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చడం ముఖ్య భూమిక పోషించినట్లు పేర్కొన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన జిహెచ్ఎంసి పాత్ర కీలకమని మంత్రి సీతక్క ప్రశంసించారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ... మలక్ పేట్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు పునరావస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె కాలనీలో 130 కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. మూసీ లో చాలా మంది బాధ పడ్డారని ఇప్పుడు ఏ బాధ ఉండదని తెలిపారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ.3.44కోట్లను 172 మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మలక్ పేట్, కార్వాన్ శాసన సభ్యులు అహ్మద్ బిన్ బలాల, కౌసర్ మొహమందిన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ సి ఇ ఓ దివ్య దేవరాజ్, మూసీ జె ఎండీ గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, మూసీ ఈ డి, ఎస్.సి కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో ప్రముఖ గాయని కెఎస్ చిత్ర ‘చిత్రామృతం’

### – డిసెంబర్ 22న శిల్పకళా వేదికలో ‘చిత్రామృతం’ మ్యూజిక్ కన్సర్ట్

### – ఎన్ ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహణ

జూబ్లీహిల్స్,అక్టోబర్18(ప్రజాజ్యోతి) : ఎన్ ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న శిల్పకళా వేదికలో ప్రముఖ గాయని కెఎస్ చిత్ర ‘చిత్రామృతం’ మ్యూజిక్ కన్సర్ట్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రముఖ గాయని కేఎస్ చిత్ర 45 ఏళ్ల ప్రస్థానానికి స్మరణార్థంగా నిర్వహించనున్న ఈ చిత్రామృతం ప్రెస్ మీట్ శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ వేదుకలో కేఎస్ చిత్ర , ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ పాల్గొని కన్సర్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇందులో ఇండియన్ ఐడల్ తెలుగు నుండి రజిని, ధృతి, రజిని పూర్ణిమ, కీర్తన, శ్రీకీర్తి, వల్లభ, కుశాల్, సాయి మాధవ్ లు చిత్ర ప్రసిద్ధ పాటలను ఆలపించారు. ఈ ప్రదర్శనతో చిత్ర ఎంతో భావోద్వేగానికి గురై, వారిని ఆశీర్వదించి, ఈ స్మరణీయ ప్రదర్శన కోసం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్పీ పట్నాయక్, చిత్రతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకొని, ఆమె వినయం వృత్తిపరమైన నిబద్ధత గురించి కొనియాడారు. ఇది ఆమెతో పనిచేసిన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేశాయన్నారు.

ఎన్ ఛాంట్ మీడియా , ఎమ్3 ఎంటర్టైన్‌మెం చిత్రామృతం కచేరీ 2024 డిసెంబర్ 22న శిల్పకళా వేదికలో జరగనుందని, టికెట్లు ఇప్పటికీ బుక్ మై షో లో అందుబాటులో ఉన్నాయి. ఈ కచేరీ చిత్ర అమరగానాలు, సహగాయనుల నివాళులతో నిండిన రాత్రిని ఆహ్వానిస్తోందని పలుపునిచ్చారు. ఈ వేదుకను నిర్వహించిన ఎన్ ఛాంట్ మీడియా ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ వారు చిత్రకి ఈ



అద్భుతమైన ఉత్సవం ద్వారా ఆమెను గౌరవించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, రాబోయే కచేరీపై తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు దోహదం

### ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు అవకాశం

### కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి

### అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు

సంగారెడ్డి , అక్టోబర్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) దోహదపడతాయని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు



వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాలను అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఈ నెలాఖరు లోపు పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని సూచించారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా కార్మిక శాఖ అధికారి రవీంధర్ రెడ్డి కి ఏటీసీ కేంద్రాల ఏర్పాటు పై దిశానిర్దేశం చేశారు. ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఏటీసీ కేంద్రాలలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఒకటి రెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానని అన్నారు. తొలి విడతగా జిల్లాలో సంగారెడ్డి ,హత్నూర, ఐ టి ఐ లు గుర్తించి , ఏటీసీ లుగా అప్ గ్రేడ్ చేయబడ్డాయని అన్నారు . ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రాంగణాలలోనే ఏటీసీ కేంద్రాలను కొనసాగిస్తూ, ఆయా కోర్సులలో శిక్షణను ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే అన్ని వసతులు, సదుపాయాలతో నూతన భవనాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఏటీసీ కేంద్రాలలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వారి సామర్థ్యాన్ని బట్టి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సులు దోహదపడతాయని కలెక్టర్ సూచించారు. స్వయం ఉపాధిని ఏర్పర్చుకుని పారిశ్రామికవేత్తలుగా స్థిరపడవచ్చని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ఎస్సెస్సీ మెమో, టీ.సీ, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. ప్రవేశాలకు ఈ నెల 31 చివరి తేదీ అయినందున గడువులోపు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఏటీసీ కేంద్రాలలో నిర్దేశిత కోర్సులలో ప్రవేశాలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని పని దినాలలో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంగారెడ్డి ,హత్నూర, ప్రభుత్వ ఐ.టీ.ఐ, లో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు . సంబంధిత వివరాల కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రిన్సి పాల్ ఫోన్ నెంబర్ 9848935146, హత్నూర ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రిన్సి పాల్ ఫోన్ నెంబర్ 9963004960 ను సంప్రదించవచ్చని తెలిపారు .

## స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

మొదటిపేజీ తరువాయి..

గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.



నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు. లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ పక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ‘అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.‘ అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

### సుప్రీం చరిత్రలో

## మరో కొత్త అధ్యాయం

మొదటిపేజీ తరువాయి..

లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ ’సేన లబ సేన’ కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని



ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## ఆసక్తికరంగా మారుతున్న వయనాడ్


మొదటిపేజీ తరువాయి..

రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీచేసి రెండ చోట్ల విజయం సాధించారు. దాంతో వాయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలో దించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకాగాంధీపై నటి కుష్బూ సుందర్‌ను బరిలో దించాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై కుష్బూ సుందర్ స్పందించారు. ఎన్నికల వేళ ఇలాంటి పుకార్లు వస్తూనే ఉంటాయన్నారు. ఇది కూడా పుకారే అని చెప్పారు. అయితే ఒకవేళ పార్టీ ఆదేశిస్తే తాను ప్రియాంకాగాంధీపై పోటీ చేయడానికి సిద్ధమేనని తెలిపారు.కాగా వాయనాడ్ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగనుంది. ఎందుకంటే అక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీ కూడా బలమైన అభ్యర్థిని బరిలో దించింది. తమ అభ్యర్థి సత్యన్ మొఖేరీ బరిలో దిగుతారని ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. కాగా వాయనాడ్ లోక్‌సభ స్థానానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 23న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్లతోపాటే ఓట్లను లెక్కించి ఫలితాన్ని వెల్లడించనున్నారు.

## పంజాబ్ సరిహద్దుల్లో ఆర్డిఎక్స్ స్వాధీనం

మొదటిపేజీ తరువాయి..

పాటు డిటోనేటర్ కూడా ఉందని బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. పంజాబ్‌లో పంచాయతీ ఎన్నికలకు దారితీసిన వారంలో భారత్‌లోకి మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న 10 పాకిస్థానీ డ్రోన్‌లు, 16 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకోవడంతో అంతర్జాతీయ సరిహద్దులో డ్రోన్ కార్యకలాపాలు పెరిగాయని బిఎస్ఎఫ్ అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. అక్టోబర్ 15న పంచాయతీ ఎన్నికలు జరిగాయి.



## పలు యూనివర్సిటీలకు వీసీల నియామకం

మొదటిపేజీ తరువాయి..

పది విసి పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా నియమితులై విసిల్లో అనుభవం, కులాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాలమూరు యూనివర్శిటీ విసిగా జి.ఎస్. శ్రీనివాస్, కాకతీయ యూనివర్శిటీ విసిగా ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విసిగా ఎం. కుమార్, శాతవాహన వర్శిటీ విసిగా ఉమేష్ కుమార్ తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్శిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్శిటీ విసిగా యాదగిరి రావు, జయశంకర్ వర్శిటీ విసిగా జానయ్య,శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టీకల్చర్ వర్శిటీ విసిగా రాజిరెడ్డిలు నియమితులయ్యారు. ప్రభుత్వ సూచనలతో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్‌చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేకసార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వసతి గృహాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. హాస్టల్స్‌లో సరైన భోజన సదుపాయం లేక, నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు అవస్థలు పడ్డ సందర్భాలు ఎన్నో. అంతేకాకుండా హాస్టల్స్‌లో విషపు పురుగులు తిరుగుతుండటంతో విద్యార్థులు మరింత భయాందోళనకు గురైన పరిస్థితులు ఉన్నాయి.అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా.. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయిన విషయం తెలిసిందే. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో (÷ు÷జీనిణజీనిజీ ఊతిణర అనీబీసబి) అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది.

ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు.

ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967